

కలకలం రేపిన శిశువు విక్రయ వ్యవహారం

- రూ.7.5 లక్షలకు బేరం
- బిడ్డ తండ్రితోపాటు తొమ్మిది మంది అరెస్టు
- మరికొందరు నిందితుల కోసం పోలీసులు గాలింపు
- కేజీహెచ్‌లోని డయాగ్నోస్టిక్ సెంటర్ టెక్నీషియన్ మధ్యవర్తిత్వం

- వార్త 7వ పేజీలో..


కర్ణాటకలో తుంగభద్ర గేటు కొట్టుకుపోవడంతో జిల్లాలోని పరిస్థితిపై సర్వత్రా ఆందోళన

జలాశయాల గేట్లు భద్రమేనా?

- పలుచోట్ల తుప్పు పట్టిన ప్రధాన గేట్లు
- గత వైసీపీ పాలనలో నిధులివ్వని వైనం
- కూటమి ప్రభుత్వంపై రైతుల ఆశలు

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి)

జిల్లాలోని జలాశయాల గేట్లు ఎంతవరకు భద్రమనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం జిల్లాలో జలాశయాల నిర్వహణను గాలికి వదిలేసింది. నిర్వహణ పనులకు ఒక్క పైసా కూడా విదల్చలేదు. జలాశయాల గేట్లకు గ్రీజు కూడా రాయడానికి డబ్బులు లేకపోవడంతో జల వనరుల శాఖ అధికారులు చేతులెత్తేశారు. దీంతో తుప్పుపట్టిన జలాశయాల గేట్ల భద్రతపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.



మాడుగుల మండలంలోని పెద్దేరు జలాశయం గేట్లు

కర్ణాటకలో తుంగభద్ర జలాశయం 19వ గేటు మూడు రోజుల క్రితం వరద నీటి తాకిడికి కొట్టుకుపోవడంతో ఇక్కడి జలాశయాలు, గేట్ల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటీవల జిల్లాలో భారీగా వర్షాలు కురిశాయి. ఎగువ ప్రాంతమైన ఏజెన్సీలో భారీ వర్షాల కారణంగా వరద తాకిడికి జిల్లాలో జలాశయాలకు భారీగా నీరు చేరుతోంది. జిల్లాలో తాండవ, రైవాడ, పెద్దేరు, కోనాం జలాశయాలున్నాయి. ఆయా జలాశయాల కింద సుమారు 3 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. జలాశయాల గేట్లు బలహీనంగా వున్నా గత వైసీపీ ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో చాలా చోట్ల గేట్లు



దేవరాపల్లి మండలం
రైవాడ జలాశయం వద్ద తుప్పు పట్టిన గేటు

తుప్పు పట్టాయి. గేట్ల జీవితకాలం 40 ఏళ్లు కాగా, జిల్లాలో జలాశయాల గేట్లు 50 నుంచి 60 ఏళ్ల కిందటివి. దీంతో కొన్నిచోట్ల గేట్లు మరమ్మతులకు గురయ్యాయి. మరికొన్ని చోట్ల స్పిల్‌వే గేట్లపై వున్న రక్షణ గోడలు దెబ్బతిన్నాయి. ఇన్నాళ్లూ బాగానే ఉన్నప్పటికీ తుంగభద్ర గేటు ఉదంతం తరువాత మన గేట్ల పరిస్థితి ఏమిటనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అందుబాటులో వున్న అరకొర నిధులతో జల వనరుల శాఖ ఇంజనీర్లు జలాశయాల గేట్ల నిర్వహణ పనులు చేయిస్తూ కాలం వెల్లదీస్తున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోననే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది.

నిర్వహణకు నోచుకోని గేట్లు ఎన్నో?

జిల్లాలో జలాశయాల గేట్ల నిర్వహణ గాలిలో దీపంలా మారింది. దేవరాపల్లి మండలంలో రైవాడ జలాశయానికి మొత్తం 10 గేట్లు ఉన్నాయి. వీటిలో సగం గేట్లు మరమ్మతులకు గురయ్యాయి. నాతవరం మండలం తాండవ జలాశయానికి నాలుగు ప్రధాన గేట్లు ఉన్నాయి. రెండు గేట్లు లీకులవున్నాయి. ప్రస్తుతం రెండు గేట్లు మాత్రమే వినియోగంలో ఉన్నాయి. గొలుగొండ మండలం వరహా జలాశయానికి ఆరు ప్రధాన గేట్లు ఉన్నాయి. రెండు గేట్లు మినహా మిగిలిన నాలుగు మరమ్మతులకు గురయ్యాయి. కోనాం జలాశయం పరిధిలో మూడు గేట్లు నిర్వహణ పనుల కోసం ప్రతిపాదనలు పంపారు. మాడుగుల మండలం పెద్దేరు జలాశయంపై ఆరు గేట్లు ఉండగా, మూడు గేట్లు మరమ్మతులకు గురయ్యాయి. ఆయా గేట్ల నిర్వహణ పనుల కోసం ఐదేళ్లుగా నిధుల కోసం ప్రతిపాదనలు పంపుతున్నా కేటాయింపులు జరగలేదు. దీంతో పనులు చేపట్టే పరిస్థితి లేకుండా పోయింది. రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ కల్యాణపులోవ జలాశయం నీటి సామర్థ్యం 460 అడుగులు కాగా సుమారు ఆరు గేట్లు ఉన్నాయి. గేట్లు మరమ్మతులకు గురై ఏళ్లు గడిచిపోతున్నా కనీసం ... మిగతా 8వ పేజీలో

మందకొడిగా వరినాట్లు

అదనులో ముఖం చాటేసిన వర్షాలు

- ఊపందుకోని ఖరీఫ్ సీజన్
- ఆగస్టు మూడవ వారం వచ్చినా 50 శాతం కూడా పడని నాట్లు



ఇంకా వరినాట్లు పడని జన్నవరం పంచాయతీలోని పంట పొలాలు

చోడవరం, ఆగస్టు 12:

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ఓ అడుగు ముందుకు, రెండు అడుగులు వెనక్కి అన్న చందంగా తయారైంది. గత నెలలో మూడవ వారం వరకు పుష్కలంగా కురిసిన వర్షాలు.. సరిగ్గా నాట్లు సమయానికి ముఖం చాటేయడంతో ప్రస్తుతం గ్రామాల్లో వరినాట్లు మందకొడిగా సాగుతున్నాయి. ఆగస్టు మూడవ వారం వస్తున్నా చాలా మండలాల్లో కనీసం 20 శాతం కూడా వరినాట్లు పడని పరిస్థితులు నెలకొన్నాయి. రిజర్వాయర్లు ఉన్న దేవరాపల్లి, చీడికాడ, మాడుగుల, రావికమతం మండలాలు మినహా మిగిలిన మండలాల్లో ఇంకా వరినాట్లు పడలేదు.

వాస్తవానికి ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో వ్యవసాయ సీజన్ మందకొడిగానే ప్రారంభమైంది. జూన్, జూలై నెల మొదటి వారం వరకు పెద్దగా వర్షాల జాడ లేకపోవడంతోపాటు ఎండలు కూడా కొనసాగడంతో ఆకుపోతలు బాగా ఆలస్యమయ్యాయి. రిజర్వాయర్ల పరిధిలోనూ, చెరువుల కింద సాగయ్యే భూముల పరిధిలో మాత్రమే విత్తనాలు చల్లారు. ఇక జూలై నెల మూడవ వారంలో వర్షాలు ప్రారంభమై దాదాపుగా 9 రోజుల పాటు కురవడంతో వరి ఆకు సిద్ధంగా ఉన్న కొందరు అన్నదాతలు దమ్ములు మొదలు పెట్టి నాట్లు వేశారు. మిగిలిన రైతులు ఆలస్యంగా విత్తనాలు చల్లారు. తీరా ఆకు ఎదిగి వరినాట్లు వేద్దామనుకునే సమయానికి తిరిగి వర్షాలు ముఖం చాటేయడంతో వరినాట్లు ముందుకు సాగడం లేదు. బోర్లు, కాలువలు ఉన్న చోట రైతులు వరినాట్లు వేస్తుండగా, మిగిలిన వారు వర్షాల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు.

వాస్తవానికి ఏటా గ్రామీణ ప్రాంతంలో జూలై నెల రెండో వారానికే చాలా చోట్ల వరినాట్లు ప్రారంభమై ఆగస్టు నెలాఖరునాటికి దాదాపుగా 80 శాతం పైగా పూర్తయ్యేవి. మిగిలిన 20 శాతం సెప్టెంబరు మొదటివారంలో పూర్తయ్యేవి. కానీ ఈ ఏడాది ఆగస్టు నెల రెండో వారం నాటికి కూడా చోడవరం సబ్ డివిజన్ పరిధిలోని మండలాల్లో 13,071 హెక్టార్లకు గాను కేవలం 4,806 హెక్టార్లలోనే వరినాట్లు అంటే 36 శాతం మేర మాత్రమే పడ్డాయి. ప్రస్తుతం రిజర్వాయర్లు ఉన్న చీడికాడ మండలంలో 40 శాతం, దేవరాపల్లి మండలంలో 50 శాతం, కె.కోటపాడు మండలంలో 43 శాతం మేర వరినాట్లు పడగా, మిగిలిన చోడవరం, బుచ్చెయ్యపేట మండలాల్లో తక్కువ స్థాయిలో వరినాట్లు పడ్డాయి. రిజర్వాయర్ల నుంచి వదిలే నీరుతో పాటు, వర్షాలు కూడా పడితే కాలువల ... మిగతా 8వ పేజీలో



కాలువలు ఉన్న జి.జగన్నాథపురం పరిధిలో వరినాట్లు వేస్తున్న దృశ్యం

చోడవరం సబ్ డివిజన్‌లో 36 శాతం వరినాట్లు

సబ్ డివిజన్ పరిధిలో మొత్తంగా 36 శాతం మేర మాత్రమే వరినాట్లు పడ్డాయి. మండలాల వారీగా ఈ నెల 9 నాటికి పడిన వరినాట్లు వివరాలు ఇలా ఉన్నాయి.

మండలం	సాధారణ విస్తీర్ణం	పడిన వరినాట్లు	శాతం
1 చోడవరం	2,298 హెక్టార్లు	352 హెక్టార్లు	15
2. బుచ్చెయ్యపేట	2,422	570	23
3 కె. కోటపాడు	2,379	1,031	43
4.దేవరాపల్లి	3,280	1,667	50
5. చీడికాడ	2,692	1,186	44

ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమి దూరం

- టీడీపీ అధిష్ఠానం నిర్ణయం
- నామినేషన్ల దాఖలుకు నేటితో ముగియనున్న గడువు

విశాఖపట్నం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ (స్థానిక సంస్థల కోటా) ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని 'కూటమి' నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. విజయం సాధించేందుకు అవసరమైన బలం లేనందున పోటీ చేయకపోవడమే మంచిదని మెజారిటీ నేతలు అభిప్రాయపడినట్టు చెబుతున్నారు. ఈ మేరకు సోమవారం రాత్రి అధిష్ఠానం కూడా సూచనప్రాయంగా సంకేతాలు పంపింది. కాగా ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో మొత్తం 838 మంది ఓటర్లు (జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, జీవీఎంసీ కార్పొరేటర్లు, నర్సీపట్నం, ఎలమంచిలి కౌన్సిలర్లు) ఉన్నారు. ఎన్నికల్లో గెలుపొందాలంటే 420 ఓట్లు రావాలి. కూటమికి రమారమి 300 ఓట్లు ఉన్నాయి. మిగిలిన 120 ఓట్లు సమీకరించుకునే స్థాయి అధికార పక్షానికి ఉంది. అయినా పోటీపై అధిష్ఠానం ఆలోచనలో పడినట్టు తెలిసింది. ఒక ఎమ్మెల్సీ సీటు కోల్పోయినంత మాత్రాన వచ్చే నష్టమేమీ ఉండదని నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. ఇదిలావుండగా నామినేషన్ల దాఖలుకు మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల వరకూ గడువు ఉంది. ఈలోగా ఏమైనా నిర్ణయం మారితే తప్ప పోటీకి దూరంగా ఉండడం దాదాపు ఖాయమని తెలిసింది. దీనిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా సోమవారం రాత్రి వరకు ఉన్న సమాచారం అయితే ఇదేనని, ఒకవేళ మంగళవారం ఉదయం ఏమైనా అధినేత నిర్ణయం తీసుకుంటే దానికి అనుగుణంగా ముందుకువెళతామన్నారు.

టీడీపీలో బుచ్చెయ్యపేట ఎంపీపీ చేరిక

బుచ్చెయ్యపేట : వైసీపీకి షాక్ తగిలింది. బుచ్చెయ్యపేట ఎంపీపీ దాకవరపు నాగేశ్వరీదేవి, వడ్డాది-1, పోలేపల్లి ఎంపీటీసీ సభ్యులు ఇంటి అప్పారావు, సీతా సన్యాసినాయుడు సోమవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సమక్షంలో ఆ పార్టీలో చేరారు. శ్రీనివాసరావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దీంతో మండలంలో మొత్తం 18 మంది సభ్యులు ఉండగా, టీడీపీ ఎంపీటీసీ సభ్యుల సంఖ్య 12కి చేరింది. వీరు కాకుండా మరో నలుగురు సభ్యులు టీడీపీలో చేరడానికి రంగం సిద్ధమైందని సమాచారం. ఈ కార్యక్రమంలో చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో మెరుగుపడిన ర్యాంకు

ఏయూ జోరు

- ఓవరాల్ కేటగిరీలో 41వ స్థానానికి ఎగబాకిన వర్సిటీ
- యూనివర్సిటీల కేటగిరీలో 25వ స్థానం
- తొలిసారి ప్రకటించిన స్టేట్ యూనివర్సిటీస్ కేటగిరీలో ఏడో స్థానం
- మేనేజ్‌మెంట్ స్టడీస్ కేటగిరీలో ఐఐఎంకు 26వ స్థానం



ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ టేబుల్

సంవత్సరం	వర్సిటీ కేటగిరీ	ఓవరాల్
2020	19	36
2021	24	48
2022	36	71
2023	43	76
2024	25	41

విశాఖపట్నం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకింగ్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ ఏడాది మెరుగైన స్థానం దక్కించుకుంది. కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ సోమవారం సాయంత్రం ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులను విడుదల చేసింది. ఏయూ పలు కేటగిరీల్లో మెరుగైన ర్యాంకు సాధించింది. జాతీయ స్థాయిలో ఓవరాల్ కేటగిరీలో 55.97 స్కోరుతో ఏయూ 41వ స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో గడిచిన ఏడాది 76వ స్థానంలో ఉన్న ఏయూ ఏడాది వ్యవధిలో తన స్థానాన్ని మెరుగుపరుచుకుంది. ఇక, విశ్వ విద్యాలయాల విభాగంలో 57.67 స్కోరుతో 25వ స్థానాన్ని సాధించింది. గత ఏడాది ఇదే కేటగిరీలో 43వ స్థానంలో నిలిచిన ఏయూ ఈసారి 18 స్థానాలను మెరుగుపరుచుకుంది. ఇంజనీరింగ్ విభాగంలో 45.6 స్కోరుతో 90వ స్థానాన్ని దక్కించుకుంది. గత ఏడాది ఇదే విభాగంలో 94వ స్థానంలో ఉంది. ఫార్మసీ విభాగంలో ఏయూ ఫార్మసీ కళాశాల 56.11 స్కోరుతో 34వ స్థానాన్ని సాధించింది. గత ఏడాది (22వ స్థానం)తో పోలిస్తే ఏయూ ఫార్మసీ కళాశాల వెనుకబడింది. లా విభాగంలో వర్సిటీలోని న్యాయ కళాశాల 58.75 స్కోరుతో 16వ స్థానంలో, దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వవిద్యాలయం 47.94 స్కోరుతో 39వ స్థాన దక్కించుకున్నాయి. అదేవిధంగా ఈ ఏడాది తొలిసారిగా విడుదల చేసిన దేశంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు కేటగిరీలో ఏయూ టాప్ 10లో చోటు దక్కించుకుంది. తమిళనాడులోని అన్నా ... మిగతా 8వ పేజీలో

స్వాతంత్ర్య దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

అనకాపల్లి టౌన్, ఆగస్టు 12 : స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమానికి అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం ఆర్డీవో చిన్నికృష్ణ, డీఎస్పీ అప్పలరాజు, జీవీఎంసీ జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.15వ తేదీన ఉదయం తొమ్మిది గంటలకు జాతీయ పతాకావిష్కరణ జరగనుంది. కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాలకు చెందిన 22 స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ఆర్డీవో చిన్నికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేశ్, సీఐలు జి.శంకరరావు, పి.పైడపునాయుడు, ఎస్ఐలు వెంకటేశ్వరరావు, రషీద్, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

600 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ



జాతీయ జెండాతో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

మండలంలోని బయ్యవరం ఆర్చి నుంచి తేగాడ మోడల్ హైస్కూల్ వరకు 600 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థులు సోమవారం భారీ ర్యాలీ చేశారు. ఉమా హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సీఐ వినోద్‌బాబు ప్రారంభించారు. ఈ ర్యాలీలో మహిళలు ప్రదర్శించిన కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల విద్యార్థులు, కూటమి నేతలు పాల్గొన్నారు. - కశింకోట

పాచిపోయిన చికెన్ జాయింట్లు



- రోజుల తరబడి నిల్వ ఉంచిన చికెన్ లాలీ పప్‌లు, కర్రీ
- ఇన్నోసెంట్ బ్యాచిలర్ అండ్ ఫ్యామిలీ రెస్టారెంట్, గ్రీన్ వ్యాలీ రెస్టో కేఫ్‌లలో ఆహార భద్రత, ప్రమాణాల శాఖ అధికారులు జరిపిన తనిఖీల్లో బహిర్గతం

- వార్త 7వ పేజీలో..

టీచర్ల సర్దుబాటు ప్రక్రియకు బ్రేక్

- ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థనతో వాయిదా
- మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తారనే దానిపై త్వరలో స్పష్టత

అనకాపల్లి, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సోమవారం నుంచి చేపట్టాల్సిన ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ (వర్క్ ఎడ్జస్ట్‌మెంట్)కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి జిల్లా విద్యాశాఖాధికారులకు ఉత్తర్వులు అందాయి. మళ్లీ సర్దుబాటు ప్రక్రియ ఎప్పుడు అనే దానిపై తదుపరి మార్గదర్శకాలు జారీ చేస్తామని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం గతంలో జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో 250 మంది ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియలో భాగంగా బదిలీలు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. విద్యా సంవత్సరం మధ్యలో, గత వైసీపీ ప్రభుత్వం జారీ చేసిన జీవో ఆధారంగా జరుగుతున్న సర్దుబాట్ల ప్రక్రియతో తమకు ఇబ్బందులు తప్పవని పలువురు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే తాము పనిచేస్తున్న మండలాల్లో పిల్లలు చదువుతున్నారని, విద్యా సంవత్సరం మధ్యలో సర్దుబాట్ల పేరుతో అంతర్ జిల్లా బదిలీలకు ప్రభుత్వం పూనుకోవడం సరికాదని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ చర్యలను వ్యతిరేకించిన ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ సర్దుబాటు ప్రక్రియను వ్యతిరేకిస్తూ, ఉపాధ్యాయులు ఎవరూ సోమవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయాల్లో జరగబోయే సర్దుబాట్ల కౌన్సెలింగ్‌కు హాజరుకావద్దని పిలుపునిచ్చింది. గత వైసీపీ ప్రభుత్వం విడుదల చేసిన 117 జీవోను రద్దు చేసిన తరువాతే ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ జరపాలని డిమాండ్ చేసింది. రాష్ట్ర, జిల్లా స్థాయి ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో అనకాపల్లి జిల్లాలో ఉపాధ్యాయులు, విద్యార్థుల నిష్పత్తుల ఆధారంగా జరగాల్సిన సర్దుబాట్ల ప్రక్రియను నిలిపివేశారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి ఎంవీ లక్ష్మమ్మ మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ నుంచి తదుపరి ఉత్తర్వులు, మార్గదర్శకాలు వచ్చిన వెంటనే సర్దుబాట్ల ప్రక్రియ చేపడతామని, అంతవరకు నిలిపి వేస్తున్నట్టు స్పష్టం చేశారు.

క్రైం... crime news

భీమలింగేశ్వరస్వామి ఆలయంలో చోరీ


ఇరువాడ బైపాస్‌లో చోరీ జరిగిన భీమలింగేశ్వరస్వామి ఆలయం

సబ్బవరం, ఆగస్టు 12: మండలంలోని ఇరువాడ గ్రామంలో బైపాస్ రోడ్డుకు ఆనుకొని ఉన్న ప్రముఖ పురాతన భీమలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. సుమారు రూ.లక్ష విలువైన ధారపాత్రను దొంగలు అపహరించుకుపోయారు. దీనికి సంబంధించి ఆలయ ఈవో రాధా సులోచన తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. ఆలయ అర్చకులు దంతులూరి లక్ష్మీకృష్ణ కల్యాణ శర్మ యధావిధిగా ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో ఆలయం తలుపులు మూసి వేసి ఇంటికి వెళ్లిపోయారు. సోమవారం ఉదయం కొందరు భక్తులు స్వామివారి దర్శనానికి ఆలయానికి వచ్చారు. అయితే ఆలయం తలుపులు తీసి ఉండడంతో లోపలికి వెళ్లి చూశారు. ఆలయంలో విలువైన ధారపాత్ర లేకపోవడంతో భక్తులు అర్చకులు కల్యాణ్‌శర్మకు ఫోన్ చేసి విషయం తెలియజేశారు. ఆయన ఆలయానికి వచ్చి చూసి ఈవోకు సమాచారం ఇచ్చారు. ఈవో రాధా సులోచన, అర్చకులు కల్యాణశర్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ పిన్నింటి రమణ తెలిపారు.

అదృశ్యమైన యువకుడు శవమయ్యాడు

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- అనుమానాస్పద మృతిగా కేసు నమోదు


మృతుడు కృష్ణ (ఫైల్)

రావికమతం, ఆగస్టు 12: అదృశ్యమైన టి.అర్జాపురం యువకుడు కోరుబిల్లి కృష్ణ (26) శవమై జీడి చెట్టుకు వేలాడుతూ కనిపించాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. దీనిపై కొత్తకోట ఎస్ఐ లక్ష్మణరావు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ఎస్ఐ అందించిన వివరాలిలా ఉన్నాయి.

మండలంలోని టి.అర్జాపురం ఎస్సీ కాలనీకి చెందిన కోరుబిల్లి కృష్ణకు కాకినాడ జిల్లా సత్యవరానికి చెందిన మహంకాళితో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. మృతుడు కృష్ణ పది రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అతడి ఆచూకీ కోసం భార్య, తల్లిదండ్రులు గాలించినా కనిపించలేదు. అయితే శనివారం సాయంత్రం జి.చీడిపల్లి సమీపంలోని జీడి తోటలో కృష్ణ పెదనాన్న కోరుబిల్లి అప్పారావు చెట్లను నరికిస్తుండగా దుర్వాసన రావడంతో వెళ్లి చూడగా జీడి చెట్టుకు వేలాడుతూ కృష్ణ కనిపించాడు. మృతదేహం పాడవడంతో భార్య కుటుంబ సభ్యులు వచ్చి ఘటన స్థలంలో ఉన్న చెప్పుల ఆధారంగా కృష్ణదేనని గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే ఎస్ఐ లక్ష్మణరావు సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి వెళ్లి శవ పంచనామా చేయించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. భార్య మహకాంళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ లక్ష్మణరావు సోమవారం తెలిపారు.

బస్సులోనే ప్రాణం విడిచాడు

- డయాలసిస్ చేయించుకొని వస్తుండగా ఘటన


బస్సులో ప్రాణం విడచిన బూలేశ్వరరావు

చోడవరం, ఆగస్టు 12: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి బస్సులోనే ప్రాణం విడిచిన విషాద ఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. బుచ్చెయ్యపేట మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన సీతా బూలేశ్వరరావు (55)కు రెండు కిడ్నీలు చెడిపోవడంతో విశాఖ పట్నంలోని ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకుంటున్నాడు. డయాలసిస్ కోసం సోమవారం విశాఖ వెళ్లి, తిరిగి ఇంటికి వచ్చేందుకు మధ్యాహ్నం ఆర్టీసీ బస్సు ఎక్కాడు. అడ్డూరు వద్దకు వచ్చేసరికి అతని పరిస్థితి విషమించడంతో బస్సు సిబ్బంది ఆపి, అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. ఈలోగా విశాఖపట్నం వెళుతున్న ఓ అంబులెన్స్‌ను ఆపడంతో అందులోని సిబ్బంది వచ్చి, బస్సులో పడిపోయిన బూలేశ్వరరావును పరీక్షించి మృతి చెందినట్టు నిర్ధారించారు. బస్సులో బూలేశ్వరరావుకు సాయంగా వచ్చిన అతని కుమారుడు బంధువులకు సమాచారం అందించాడు. ఈలోగా బస్సు సిబ్బంది బూలేశ్వరరావును చోడవరం వరకూ తీసుకుని వచ్చి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. బస్సులో ప్రయాణిస్తూ ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికుడి ఉదంతం మిగతా ప్రయాణికులను వేదనకు గురిచేసింది. కాగా బూలేశ్వరరావుకు భార్య, కుమారుడు ఉన్నారు.

కోమళ్లపూడిలో నాటు తుపాకీ స్వాధీనం

బుచ్చెయ్యపేట, ఆగస్టు 12: లైసెన్స్ లేకుండా వేటకు వెళుతున్న వ్యక్తి నుంచి నాటు తుపాకీ స్వాధీనం చేసుకున్నట్టు సోమవారం ఎస్ఐ డి.ఈశ్వరరావు తెలిపారు. అందిన సమాచారం మేరకు కోమళ్లపూడికి చెందిన దాసరి సత్యారావును విచారించగా, తాను విజయనగరం జిల్లా ఎల్.కోట మండలం గొల్జాం గ్రామానికి చెందిన ఎం.సత్యానారాయణ నుంచి రూ.8 వేలకు నాటు తుపాకీ కొనుగోలు చేసినట్టు సత్యారావు తెలిపాడన్నారు. అతని వద్ద నుంచి తుపాకీతోపాటు సురాకారం, గంధకం, నల్లబొగ్గు, గన్ ఫౌడర్, సైకిల్ బాల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. సత్యారావుతో పాటు తుపాకీ అమ్మిన సత్యనారాయణను అరెస్టు చేసినట్టు ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు.

రేకుల షెడ్డు పైనుంచి పడి ఒకరి మృతి


మృతుడు రామారావు (ఫైల్ ఫొటో)

పరవాడ, ఆగస్టు 12: ప్రమాదవశాత్తూ రేకుల షెడ్డు పైనుంచి కింద పడిపోవడంతో ఒకరు మృతి చెందారు. జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెంలో సోమవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పరవాడ సీఐ బాల సూర్యారావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గాజువాక ప్రాంతానికి చెందిన పంచదార్ల రామారావు(40) దేశపాత్రునిపాలెం సమీపంలో గల ధావత్తు దాబా సెంటరులో గత కొంతకాలంగా క్యాషియర్ పని చేస్తున్నారు. సోమవారం ఉదయం 10 గంటల సమయంలో దాబా సెంటర్ పైకప్పు నుంచి నీరు కింద పడుతోంది. దీంతో రామారావుతో పాటు దాబా యజమాని జగదీశ్, అక్కడ పనిచేస్తున్న జేమ్స్, ప్రసాద్ కలిసి నీరు కారుతున్న ప్రదేశంలో సిమెంట్ వేసి ప్లాస్టింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రామారావు ప్రమాదవశాత్తూ కాలు జారి కింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీలో భద్రపరిచారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు రేపు

అచ్యుతాపురం, ఆగస్టు 12: యోకోహామా కర్మాగారంలో ఉద్యోగాలకు స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్‌లో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. 2020-23 మధ్య కాలంలో డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా పాసైన మహిళా అభ్యర్థులు, 18-24 మధ్య వయసు కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు. ఉదయం పది గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 97012 41753 ఫోన్ నంబరును సంప్రతించాలని కోరారు.

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	70.00
లైవ్ ధర	90.00
విత్ స్కిన్	150.00
స్కిన్ లెస్	160.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	485
విజయనగరం	489
శ్రీకాకుళం	489

పెచ్చుమీరిన ఆకతాయిల ఆగడాలు

- జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో గంజాయి, మద్యం మత్తులో హల్‌చల్
- కాలనీవాసులతో తరచూ ఘర్షణలు
- ప్రశ్నించిన వారి ఇళ్లపై దాడులు
- బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్న కాలనీవాసులు


జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ


ఏసీ బాక్సును కిందకు లాగేయడంతో వేలాడుతున్న దృశ్యం (ఫైల్ ఫొటో)

పరవాడ, ఆగస్టు 12: గొర్లివానిపాలెం పంచాయతీ పరిధి జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఇక్కడ నివాసం ఉండే కొంతమంది యువత గంజాయి, మద్యం మత్తులో మునిగి తేలుతున్నారు. ఇళ్లపై దాడులకు దిగుతూ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. దీంతో కాలనీవాసులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

పరవాడ పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ ఉంది. ఇక్కడ సుమారు రెండు వేల కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాతో పాటు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, యూపీ రాష్ట్రాలకు చెందిన వారు ఈ కాలనీలో అద్దెకు ఉంటున్నారు. కాలనీ ఏర్పాటై సుమారు 10 ఏళ్లు కావస్తున్నది. తొలినాళ్లలో కాలనీలో ఇళ్లు చాలా వరకు ఖాళీగానే ఉండేవి. అయితే పరవాడ ప్రాంతంలో ఫార్మాసిటీ, ఎన్టీపీసీ పరిశ్రమలు ఏర్పాటు కావడంతో ఇక్కడ కాలనీలోని ఇళ్లకు డిమాండ్ ఏర్పడింది. తొలినాళ్లలో ఎంతో ప్రశాంతంగా ఉండే ఈ కాలనీలో ఇటీవల స్థానికంగా ఉంటున్న కొంతమంది యువత గంజాయి, మద్యానికి బానిసలయ్యారు. గంజాయి వ్యాపారం కూడా గుట్టు చప్పుడు కాకుండా సాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గంజాయి, మద్యం సేవించి తరచూ కాలనీవాసులతో ఘర్షణలకు దిగుతున్నారు. ఎవరైనా నిలదీస్తే వారి ఇళ్లపై దాడులకు దిగుతున్నారు. ఇదే విధంగా కాలనీలోని తిప్పాని శ్రీనివాసరావు అనే వ్యక్తి ఇంటిపై ఇటీవల అల్లరి మూకలు దాడులు చేశాయి. ఇంటి బయట చెత్తతో పాటు ఎంగిలి ఆహార పదార్థాలను విడిచిపెట్టారు. ఏసీ ఫ్యాన్ బాక్సును ధ్వంసం చేశారు. శ్రీనివాసరావుకు చెందిన ద్విచక్ర వాహనాన్ని కూడా ధ్వంసం చేయడానికి యత్నించారు. ఇళ్ల ముందు కూర్చోవడానికి కాలనీలోని పలుచోట్ల సిమెంట్ బల్లలను ఏర్పాటు చేయగా, వాటిని కూడా కొన్ని చోట్ల ధ్వంసం చేశారు. తరచూ ఇలాంటి సంఘటనలు కాలనీలో చోటుచేసుకోవడంతో కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు. రాత్రి ఎనిమిది గంటల సమయంలో కొంతమంది యువత గంజాయి, మద్యం సేవించి గ్రూపులుగా విడిపోయి ద్విచక్ర వాహనాలతో కాలనీ వీధుల్లో బైక్ రైడ్ నిర్వహిస్తున్నారు. దీని వల్ల రోడ్డు ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉంది. అలాగే మద్యం సేవించిన అనంతరం బాటిళ్లను పగులగొట్టి సమీపంలో ఉన్న జర్నలిస్టుల లేఅవుట్‌లో పడేస్తున్నారు. ఆ ప్రాంతమంతటినీ అధ్వానంగా మార్చేశారు.

విద్యార్థినుల పట్ల వెకిలి చేష్టలు

కాలనీకి సమీపంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఉన్నాయి. కళాశాల, పాఠశాల విడిచిపెట్టే సమయానికి అల్లరిమూకలు బైక్‌లతో విద్యార్థినుల ముందు ర్యాష్ రైడ్ చేయడంతో పాటు హారన్ కొడుతూ వెకిలి చేష్టలకు పాల్పడుతున్నారు. ఇటీవల కాలంలో వీరి చేష్టలు మరీ పెచ్చుమీరిపోయాయి. ఇదే విషయమై ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యంతో కలిసి కాలనీ మహిళలు పరవాడ సీఐ బాల సూర్యారావుకు ఫిర్యాదు చేశారు. కాలనీలో రోజూ రాత్రి వేళ పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని, కళాశాల, పాఠశాల విడిచిపెట్టే సమయానికి ఆయా ప్రాంతాల్లో పోలీసులను మఫ్టీలో ఉంచాలని స్థానికులు కోరుతున్నారు.

మారనున్న మండల పరిషత్ పాలకవర్గంలో సమీకరణలు

- ఆరుగురు వైసీపీ సభ్యుల్లో నలుగురు జనసేనలో చేరిక
- మార్పు అనివార్యమని జోరుగా చర్చ

ఎలమంచిలి, ఆగస్టు 12: ఎలమంచిలి మండల పరిషత్ పాలకవర్గంలో సమీకరణలు మారనున్నాయన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఎలమంచిలి మునిసిపాలిటీ ఏర్పడిన తరువాత ఏడు ఎంపీటీసీ స్థానాలతో మండల పరిషత్ పాలకవర్గం ఏర్పడింది. ఎలమంచిలి మండలంలో ఏడు ఎంపీటీసీ స్థానాలకు గతంలో ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో టీడీపీ అధిష్ఠానం నిర్ణయం మేరకు ఆ పార్టీ అభ్యర్థులెవరూ ఎన్నికల్లో పోటీ చేయలేదు. దీంతో అన్ని స్థానా లను వైసీపీ గెలుచుకుంది. ఎంపీపీగా బోదెపు గోవింద్, వైస్ ఎంపీపీలుగా రాజాన శేషు, ఎస్.ఉమాలు ఎన్నికయ్యారు. ఏడుగురు ఎంపీటీసీ సభ్యులతో పాటు కోఆప్షన్ సభ్యుడు సిద్దా నూకేశ్వరావులతో కలిపి మండల పరిషత్ పాలకవర్గం ఏర్పడింది. ఏడుగురు ఎంపీటీసీ సభ్యులకు గాను ఏటికొప్పాక-2 ఎంపీటీసీ నగిరెడ్డి దేవుడమ్మ మృతి చెందారు. మిగిలిన ఆరుగురు సభ్యుల్లో నలుగురు జనసేన పార్టీలో చేరిపోయారు. నాలుగు రోజుల క్రితం వైస్ ఎంపీపీలు రాజాన శేషు, ఎస్.ఉమాలతో పాటు ఎంపీటీసీ సభ్యులు బుర్రే శివలక్ష్మి, నగిరెడ్డి అమ్మాజీ భర్త అచ్చియ్యనాయుడులు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సమక్షంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో ఎంపీపీ బొదెపు గోవింద్, బయ్యవరం ఎంపీటీసీ సభ్యుడు వి.రామగణేశ్ మాత్రమే వైసీపీలో మిగిలారు. ఈ నేపథ్యంలో మండల పరిషత్ పాలకవర్గం సమీకరణలు మారవచ్చన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

తప్పుడు ఫిర్యాదులతో గ్రామాభివృద్ధికి విఘాతం

- హోం మంత్రికి రాజయ్యపేట మత్స్యకార నాయకుల ఫిర్యాదు


హోం మంత్రికి ఫిర్యాదు చేస్తున్న రాజయ్యపేట పెద్దలు, మత్స్యకార నేతలు

నక్కపల్లి, ఆగస్టు 12: మండలంలోని రాజయ్యపేట మత్స్యకార గ్రామ పంచాయతీపైనా, పంచాయతీ సెక్రటరీపై తరచూ ఈ గ్రామానికి చెందిన ఒక యువకుడు తప్పుడు ఫిర్యాదులు, ఆరోపణలు చేయడం వల్ల గ్రామాభివృద్ధి కుంటుపడుతోందని ఆ గ్రామ పెద్దలు, టీడీపీ మత్స్యకార నాయకులు వాపోయారు. ఈ మేరకు సోమవారం రాత్రి హోం మంత్రి వంగలపూడి అనితకు ఫిర్యాదు చేశారు. గ్రామ సర్పంచ్ పిక్కి అప్పలనర్స కుమారుడు పిక్కి కామేశ్వరరావు వార్డు సభ్యుడిగా వున్నప్పుడు ఆయనపై ఆ యువకుడు లేనిపోని ఆరోపణలు చేసేవాడని, పంచాయతీ సెక్రటరీపై కూడా మూడేళ్ల నుంచి తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నాడని హోం మంత్రికి తెలిపారు. ఆ యువకుడు చేసిన ఫిర్యాదులపై ఉన్నతాధికారులు విచారణ జరిపితే విచారణకు గైర్హాజరవుతున్నాడని చెప్పారు. ఈ కారణంగా తమ గ్రామంలో పనిచేయడానికి ఏ అధికారి ముందుకురావడం లేదని, తప్పుడు ఫిర్యాదులు వల్ల గ్రామానికి చెడ్డపేరు వస్తోందని హోం మంత్రికి తెలిపారు. ఆమెను కలిసిన వారిలో రాజయ్యపేట టీడీపీ మత్స్యకార నాయకులు వున్నారు.

టీచర్ల సర్దుబాటును నిలిపివేయాలని వినతి


డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

తుమ్మపాల, ఆగస్టు 12 : ప్రభుత్వం తలపెట్టిన టీచర్ల సర్దుబాటును వెంటనే నిలుపుదల చేయాలని ఫ్యాప్టో చైర్మన్ గొంది చినబ్బాయి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం డీఈవో ఎం. వెంకటలక్ష్మిని ఫ్యాప్టో అనకాపల్లి జిల్లా నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నంబరు 117న రద్దు చేస్తేనే గాని టీచర్ల సర్దుబాటును ఒప్పుకోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు వై.సుధాకర్, పరదేశి, రవీంద్రబాబు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

దువ్వాడ మీదుగా హైదరాబాద్, సంత్రాగచ్చి మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఆగస్టు 12: స్వాతంత్ర్య దినోత్సవ వారాంతపు సెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వయా దువ్వాడ మీదుగా హైదరాబాద్, సంత్రాగచ్చి మధ్య ఒక ట్రిప్పు (రానుపోను) ఏసీ ప్రత్యేక రైలు సర్వీసులను ప్రవేశపెడుతున్నట్టు సీనియర్ డీసీఎం కే సందీప్ తెలిపారు. 07069 నంబరు గల ప్రత్యేక రైలు ఈనెల 14న (బుధవారం) ఉదయం 5.30 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి రాత్రి 7.30 గంటలకు దువ్వాడ, మర్నాడు మధ్యాహ్నం 12.00 గంటలకు సంత్రాగచ్చి చేరుతుంది. తిరిగి 07070 నంబరు గల ప్రత్యేక రైలు ఈనెల 15న (గురువారం) మధ్యాహ్నం 3.50 గంటలకు సంత్రాగచ్చిలో బయలుదేరి మర్నాడు ఉదయం 5.38 గంటలకు దువ్వాడ, సాయంత్రం 5.30 గంటలకు హైదరాబాద్ చేరుతుంది.

దువ్వాడ మీదుగా నడుస్తున్న ప్రత్యేక రైళ్లు పొడిగింపు

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా దువ్వాడ మీదుగా వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్న పలు రైళ్లను రానుపోను మరో నాలుగు ట్రిప్పులు పొడిగించినట్టు సీనియర్ డీసీఎం కే సందీప్ తెలిపారు. వీటిలో ఎర్నాకులం -పాట్నా (06085) అన్ రిజర్వ్‌డ్ రైలును ఈనెల 16 నుంచి వచ్చే నెల ఆరు వరకు (ప్రతి శుక్రవారం), తిరుగు ప్రయా ణంలో పాట్నా-ఎర్నాకులం (06086) అన్ రిజర్వ్‌డ్ రైలును ఈనెల 19 నుంచి వచ్చే నెల తొమ్మిది వరకు (ప్రతి సోమవారం), కొయంబత్తూర్- బరౌని ఎక్స్‌ప్రెస్ (06059) ఈనెల 13 నుంచి వచ్చే నెల మూడు వరకు (ప్రతి మంగళవారం), తిరుగు ప్రయాణంలోని బరౌని-కొయంబత్తూరు ఎక్స్‌ప్రెస్ (06060) ఈనెల 16 నుంచి వచ్చే నెల తొమ్మిది వరకు (ప్రతి శుక్రవారం) నడుపుతారు. అలాగే, కొయంబత్తూర్-ధనబాద్ ఎక్స్‌ప్రెస్ (06063) ఈనెల 16 నుంచి వచ్చే నెల ఆరు వరకు (ప్రతి శుక్రవారం), తిరుగు ప్రయాణంలోని ధనబాద్-కొయంబత్తూర్ ఎ క్స్‌ప్రెస్ (06 064) ఈనెల 19 నుంచి వచ్చే నెల తొమ్మిది వరకు (ప్రతి సోమవారం), తిరునెల్వేలి-షాలిమార్ ఎక్స్‌ప్రెస్ (06087) ఈనెల 15నుంచి వచ్చేనెల ఐదు వరకు (ప్రతి గురువా రం), తిరుగు ప్రయాణంలోని షాలిమార్-తిరునెల్వేలి ఎక్స్‌ప్రెస్ (06088) ఈనెల 17 నుంచి వచ్చే 17 వరకు (ప్రతి శనివారం) అందుబాటులో ఉంటాయన్నారు.

నేటి మధ్యాహ్నం వరకే అప్పన్న దర్శనాలు

సింహాచలం, ఆగస్టు 12 : అప్పన్న సోదరీమణులు, సింహగిరి ప్రజల ఆరాధ్య దేవతలు పాడాలమ్మ, పుట్ట బంగారమ్మ వార్షిక పండుగ పురస్కరించుకుని మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటల వరకు మాత్రమే భక్తులకు దర్శనాలు లభిస్తాయని దేవస్థానం ఈఓ శ్రీనివాసమూర్తి తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం ఉదయం ప్రభాతారాధనలు ముగిసిన తరువాత ఉదయం 6.30 గంటల నుంచి భక్తులకు యథావిధిగా దర్శనాలు లభిస్తాయని చెప్పారు. 14న సుప్రభాతసేవ, ప్రభాత ఆరాధన సేవా టికెట్ల విక్రయాలు రద్దు చేసినట్టు ప్రకటించారు.

కలకలం రేపిన శిశువు విక్రయ వ్యవహారం

- రూ.7.5 లక్షలకు బేరం
- బిడ్డ తండ్రితోపాటు తొమ్మిది మంది అరెస్టు
- మరికొందరు నిందితుల కోసం పోలీసులు గాలింపు
- కేజీహెచ్‌లోని డయాగ్నోస్టిక్ సెంటర్ టెక్నీషియన్ మధ్యవర్తిత్వం

విశాఖపట్నం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): నగరంలో కలకలం రేపిన ఆడ శిశువు విక్రయం కేసులో తొమ్మిది మందిని త్రీటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. శిశువును వైద్య చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు, నిందితులను రిమాండ్‌పై కేంద్ర కారాగారానికి తరలించారు. ఈ కేసులో మరికొందరిని అరెస్టు చేయాల్సి ఉండడంతో పోలీసులు పూర్తి వివరాలు వెల్లడించడంలో గోప్యత పాటిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

కంచరపాలెం సమీపంలోని కప్పరాడ ప్రాంతవాసి ఐదు నెలల కిందట ప్రసవం కోసం కేజీహెచ్‌లో చేరింది. ఆ సమయంలో వైద్యులు స్కానింగ్ చేయాల్సి ఉండడంతో ఆస్పత్రి ఆవరణలోని మెడాల్ డయాగ్నోస్టిక్స్ ల్యాబ్‌కు పంపించారు. అక్కడ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న వ్యక్తి ఆమెతో మాటలు కలిపాడు. దంపతులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్టు గుర్తించాడు. పుట్టబోయే బిడ్డను విక్రయిస్తే రూ.పది లక్షలు వరకూ వస్తాయని ఆశచూపించాడు. ఆర్థిక ఇబ్బందులతోపాటు వారి అనారోగ్యం కారణంగా శిశువును విక్రయించేందుకు ఆ దంపతులు సంసిద్ధత వ్యక్తంచేశారు. దీంతో అతను...ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న తన స్నేహితుడికి విషయం చేరవేశాడు. ఇద్దరూ కలిసి పిల్లల కోసం అప్పటికే తమను సంప్రతించిన రాంబిల్లి ప్రాంతానికి చెందిన దంపతులకు సమాచారం ఇచ్చారు. రాంబిల్లికి చెందిన ఇద్దరు పెళ్లి చేసుకోకుండా గత పదేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. తమ వృద్ధాప్యంలో బాగోగులు చూసేందుకు బిడ్డ అవసరమని శిశువును కొనుగోలు చేసేందుకు సిద్ధమయ్యారు. ఆస్పత్రిలో ఉండగా శిశువును విక్రయిస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుంది కాబట్టి కొన్నాళ్ల తర్వాత తీసుకువెళ్లేలా ఇరువర్గాలకు మధ్యవర్తులుగా ఉన్నవారు చెప్పారు. దీని ప్రకారం శిశువుకు ఐదు నెలలు రావడంతో ఆస్పత్రి డయాగ్నోస్టిక్ సెంటర్ టెక్నీషియన్ తోపాటు ల్యాబ్ టెక్నీషియన్‌లు ఆడశిశువు తల్లిదండ్రులను సంప్రతించారు. శిశువును విక్రయించేందుకు తల్లి తటపటాయించడంతో ఆమె ఆడపడుచుతోపాటు మరికొందరు కుటుంబసభ్యుల ద్వారా మధ్యవర్తులు ఒప్పించారు. దీంతో శనివారం రాత్రి బిడ్డను అప్పగించి, డబ్బులు తీసుకునేందుకు ఐదేళ్ల శిశువును తీసుకుని దంపతులు, ఆడపడచు, ఇద్దరు మధ్యవర్తులు మరో ఐదుగురు కుటుంబసభ్యులు సిరిపురం సమీపంలోని హార్బర్ పార్క్ వద్దకు చేరుకున్నారు. రూ.7.5 లక్షలకు శిశువును విక్రయించేందుకు ఒప్పందం కుదరడంతో చెక్ ద్వారా ఆ మొత్తాన్ని ఇచ్చేందుకు కొనుగోలుదారులు సిద్ధమయ్యారు. ఆ సమయంలో సీపీ హెల్ప్‌లైన్ నంబర్‌కు గుర్తు తెలియని వ్యక్తులు సమాచారం ఇవ్వడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం ఇచ్చి వారిద్వారా డెకాయి ఆపరేషన్ నిర్వహించారు. శిశువుతోపాటు తల్లిని మరో తొమ్మిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని త్రీటౌన్ పోలీసులకు అప్పగించారు. శిశువును తొలుత శిశుగృహకు తరలించారు. అయితే శిశువుకు వైద్యచికిత్స అవసరం కావడంతో అక్కడి నుంచి తల్లితోపాటు కేజీహెచ్‌కు తరలించారు. పోలీసులు శిశువు భర్త సహా తొమ్మిది మంది నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రెండు చెక్‌లు, ఆరు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్ నిమిత్తం కేంద్ర కారాగారానికి తరలించారు. ఈ కేసులో మరికొందరు నిందితులను అరెస్టు చేయాల్సి ఉన్నందున వివరాలను బయటపెట్టడం లేదని త్రీటౌన్ సీఐ పార్థసారథి వివరించారు.

పాచిపోయిన చికెన్ జాయింట్లు

- రోజుల తరబడి నిల్వ ఉంచిన చికెన్ లాలీ పప్‌లు, కర్రీ
- ఇన్నోసెంట్ బ్యాచిలర్ అండ్ ఫ్యామిలీ రెస్టారెంట్, గ్రీన్ వ్యాలీ రెస్టో కేఫ్‌లలో ఆహార భద్రత,
- ప్రమాణాల శాఖ అధికారులు జరిపిన తనిఖీల్లో బహిర్గతం
- 4 రోజుల క్రితం మిగిలిన ఆహార పదార్థాలను వేడి చేసి వడ్డిస్తున్నట్టు గుర్తింపు
- ల్యాబ్‌కు నమూనాలు


నిల్వ ఉంచడంతో కుళ్లిపోయినట్టు కనిపిస్తున్న ఆహార పదార్థాలు

విశాఖపట్నం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): నగరంలో కొన్ని రెస్టారెంట్ల నిర్వాహకుల తీరు మారడం లేదు. రోజుల తరబడి నిల్వ ఉన్న ఆహార పదార్థాలను వేడి వేసి వినియోగదారులకు వడ్డిస్తున్నారు. జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జీపీబీ నందాజీ ఆదేశాల మేరకు సోమవారం జీవీఎంసీ పరిధిలో ఆహార భద్రత, ప్రమాణాల శాఖకు చెందిన ఇన్‌స్పెక్టర్లు జరిపిన తనిఖీల్లో ఒళ్లు గగుర్పొడిచే విషయాలు వెలుగుచూశాయి. పాత జైలు రోడ్డు, రామ్‌నగర్ ప్రాంతాల్లోని ఇన్నోసెంట్ బ్యాచిలర్ అండ్ ఫ్యామిలీ రెస్టారెంట్, గ్రీన్‌వ్యాలీ రెస్టో కేఫ్‌లో రోజుల తరబడి నిల్వ ఉంచిన గుడ్లు, పాచిపోయిన చికెన్ జాయింట్లు, లాలీపప్‌లు, బూజు పట్టిన మసాలా పేస్టులు, చికెన్ కర్రీని గుర్తించారు. నాలుగు రోజుల కిందట వండగా మిగిలిపోయిన ఆహార పదార్థాలను వేడి చేసి వినియోగదారులకు అందిస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఇందుకోసం టేస్టీ సాల్ట్, కొన్నిరకాల కలర్స్ వినియోగిస్తున్నట్టు అధికారులు తేల్చారు. ఒక్కో హోటల్‌లో సుమారు పది కిలోల చొప్పున చికెన్ జాయింట్లు, చికెన్ కర్రీ, ఇతర ఆహార పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. వాటి నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. ఫలితాలు వచ్చిన తరువాత రెస్టారెంట్స్ నిర్వాహకులకు జరిమానా విధించడంతోపాటు తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. ఈ తనిఖీలను ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్ జీవీ అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రానున్న రోజుల్లోనూ ఆకస్మిక తనిఖీలు ఉంటాయని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను విక్రయించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నందాజీ తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, బయట ఫుడ్ తీసుకునే విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. నిల్వ ఉంచిన, పాడైన ఆహార పదార్థాలను వేడి చేసి తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. మళ్లీ మళ్లీ వేడి చేసిన ఆహారం తీసుకోవడం వల్ల వాంతులు, విరేచనాలు, జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉందంటున్నారు.

చర్యలు శూన్యం

ఆహార భద్రతా, ప్రమాణాల శాఖకు చెందిన అధికారులు తనిఖీలు చేసిన ప్రతిసారి ఈ తరహా నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు బయటపడుతున్నాయి. అయితే అటువంటి రెస్టారెంట్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోకపోవడం వల్లే మిగిలిన వారికి భయం ఉండడం లేదు. అందుకే నిల్వ ఉంచిన ఆహార పదార్థాల విక్రయాలు కొనసాగుతున్నాయి. తనిఖీల్లో దొరికిన వారికి భారీగా జరిమానాలు విధించడంతోపాటు రెస్టారెంట్ సీజ్ చేయాలని, అప్పుడే ఈ తరహా ఆహార పదార్థాలు విక్రయానికి అడ్డుకట్ట పడేందుకు అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

హైవేపై అదుపు తప్పిన లారీ

▸▸ ఆగి ఉన్న మరో లారీని ఢీకొన్న వైనం ▸▸ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు



ప్రమాదానికి గురైన చేపల లోడు లారీ, పక్కనే బోల్తా పడిన క్వారీ లారీ

సబ్బవరం, ఆగస్టు 12: జాతీయ రహదారి సబ్బవరం పెదనాయుడుపాలెం వద్ద సోమవారం ఉదయం చేపల లోడుతో ఉన్న లారీ అదుపు తప్పి ఆగి ఉన్న మరో లారీని ఢీకొంది. దీంతో లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. హైవే మొబైల్ ఏఎస్ఐ రవి కుమార్ తెలిపిన వివరాలు ఇలా వున్నా యి. తాడిపల్లిగూడెం నుంచి చేపల లోడుతో ఓ లారీ అసోం రాష్ట్రం గౌహతికి బయలుదే రింది. జాతీయ రహదారి పెదనాయుడు పాలెం వద్ద ముందు వెళుతున్న ట్యాంకర్‌ను ఓవర్ టేక్ చేసి ఆగి ఉన్న మరో క్వారీ లారీని ఢీకొంది. దీంతో క్వారీ లారీ బోల్తా పడింది. చేపల లోడ్‌తో ఉన్న లారీ కేబిన్ నుజ్జునుజ్జు కావడంతో డ్రైవర్ కేబిన్‌లో ఇరుక్కుపోయాడు. హైవే మొబైల్ పోలీసులు అతికష్టమ్మీద అతనిని బయటకు తీసి అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. క్రేన్ సహాయంతో లారీని పక్కకు తీసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి'



సమావేశంలో మాట్లాడుతున్న 80వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి జోగినాయుడు

అనకాపల్లి టౌన్, ఆగస్టు 12 : వార్డుల్లో ప్రజా సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కా రంపై ప్రత్యేక దృష్టి సారిద్దామని జీవీఎంసీ 80వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి బీఎస్ఎంకే జోగినాయుడు అన్నారు. వార్డు కూటమి నాయకుల విస్తృతస్థాయి సమావేశం సోమవారం ఇక్కడ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, సూపర్‌సిక్స్‌లో వచ్చే సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతి రోజూ వార్డుల్లో ఏడు గంటలకు పర్యటించి, ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. ఈ సమావేశంలో వార్డు జనసేన అధ్యక్షుడు మళ్ల శ్రీనివాసరావు, బీజేపీ అధ్యక్షుడు మారిశెట్టి భాస్కరరావు, టీడీపీ నాయకులు బొడ్డేడ మురళీ, కర్రి మల్లేశ్వరరావు, దూలం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హోం మంత్రి దృష్టికి కారిడార్ రైతుల సమస్యలు

▸▸ చందనాడ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు 'కొప్పిశెట్టి'



వెంకటేశ్‌కు సమస్యలపై వినతి పత్రాన్ని అందిస్తున్న కారిడార్ రైతులు

నక్కపల్లి, ఆగస్టు 12 : విశాఖ- చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం నక్కపల్లి మండలంలోని పలు గ్రామాల్లో భూములిచ్చిన నిర్వాసిత రైతుల సమస్యలను హోం మంత్రి అనిత ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లనున్నట్టు టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్ తెలిపారు. సోమవారం చందనాడలో కారిడార్ రైతుల సమస్యలపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హోం మంత్రి అనిత కూడా ఈ సమస్యను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం తమ సమస్యలను హోం మంత్రికి వివరించాలంటూ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు వెంకటేశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు కోసూరి శ్రీను, రైతు సంఘం నాయకులు గింజాల లక్ష్మణరావు, సూరాకసుల గోవిందరావు, పెదకాపు, పుణ్యమంతుల బాబ్జీ, రోకళ్ల గోవింద్, పుణ్యమంతుల సత్తిబాబు, రాజు, మంచాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లైబ్రేరియన్స్ డే



అచ్యుతాపురం గ్రంథాలయంలో రంగనాథం చిత్రపటం వద్ద లైబ్రేరియన్ల నివాళి

అచ్యుతాపురం, ఆగస్టు 12 : లైబ్రేరియన్స్ డేను అచ్యుతాపురం గ్రంథాలయంలో ఎలమంచిలి నియోజకవర్గంలో గల లైబ్రేరియన్లు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రంథాలయ పితామహుడు రంగనాథం జయంతి సందర్భంగా జరిగిన ఈ వేడుకల్లో తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్య అతిథులైన స్థానిక అచ్యుత విద్యా సంస్థల కరస్పాండెంట్ పల్లి శేషగిరిరావు, సీనియర్ లైబ్రేరియన్ కె.జనార్ధన్‌లను సన్మానించారు. లైబ్రేరియన్లు బి.కోటేశ్వరరావు, వి.ఆనంద్, ఏవీ రమణ, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం : గ్రంథాలయ పితామహుడు రంగనాథన్ జయంతిని స్థానిక శాఖా గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయాధికారిణి వి.శిరీషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

కాలం ఏదైనా తాగునీటి సమస్య కామనే

▸▸ ఎలమంచిలిలోని పలు వార్డుల్లో ఇదీ దుస్థితి ▸▸ జనసేన క్యాంపు కార్యాలయం సమీపంలోని శ్యామలానగర్‌లో మరీ దారుణం
▸▸ పట్టించుకోని మునిసిపల్ అధికారులు ▸▸ అవస్థలు పడుతున్న నివాసితులు ▸▸ ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించాలని వేడుకోలు



శ్యామలానగర్‌లో మూడు నెలలుగా చుక్క నీరు రాల్చని కుళాయి



ట్యాంకర్ ద్వారా మునిసిపాలిటీ సరఫరా చేసిన నీటిని పట్టుకుంటున్న స్థానికులు

ఎలమంచిలి, ఆగస్టు 12 : మునిసిపాలిటీలోని పలు వార్డుల్లో తాగునీరు పెద్ద సమస్యగా మారింది. కొన్నిచోట్ల పైపులైన్ల మరమ్మతుల కారణంగా అంతంత మాత్రంగా కుళాయిల నుంచి నీరు వస్తుండగా, శ్యామలానగర్ వంటి ప్రాంతంలో మూడు నెలలుగా కుళాయిల నుంచి చుక్కనీరు రాని పరిస్థితి నెలకొంది. దీంతో కాలం ఏదైనా తాగునీటి కష్టాలు ఇక్కడ కామన్ అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఉదాహరణకు సోమవారం నాటి పరిస్థితినే తీసుకుంటే.. ప్రతిరోజూ గంటపాటు మునిసిపాలిటీలో తాగునీటిని విడుదల చేసేవారు. అయితే పైప్‌లైన్ల మరమ్మతులు కారణంగా అర్ధగంట పాటే నీరు వచ్చినట్టు పలువురు చెపుతున్నారు. ఈ నీరు ఎటుకూ సరిపోవడం లేదని మహిళలు వాపోతున్నారు. మరీ విచిత్రం ఏమిటంటే ఎమ్మెల్యే క్యాంపు క్యాంపు (జనసేన) కార్యాలయం సమీపంలోని శ్యామలానగర్‌లో మూడు నెలలుగా తాగునీటి కష్టాలు వెంటాడుతున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. రైల్వే స్టేషన్, పరమేశ్వరీ థియేటర్ మధ్యలో అదీ మెయిన్ రోడ్డు పక్కనే ఈ శామలానగర్ ఉంటుంది. ఇక్కడ మూడు నెలల నుంచి కుళాయిల ద్వారా చుక్కనీరు రావడం లేదంటే నివాసితులు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అలాగే, రాజీవ్‌గాంధీ క్రీడా మైదానంలో సుమారు ఐదు సంవత్సరాలుగా చేతి బోరు పనిచేయడం లేదు. దీంతో క్రీడాకారులు, వాకర్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం వందలాది మంది క్రీడాకారులు ఉపయోగించే చేతిబోరును బాగుచేయాలన్న కనీస ఆలోచనను మునిసిపల్ అధికారుల్లో లేకపోతోందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా పలు చోట్ల తాగునీటి కష్టాలు ఉన్నాయి. వీటన్నింటిపైన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రత్యేక దృష్టి సారించాల్సిందిగా పట్టణవాసులు కోరుతున్నారు.

'సర్దుబాటు'పై ఉపాధ్యాయుల ఆందోళన



ఎంఈవోకు వినతిని అందిస్తున్న ప్రతినిధులు

ఎలమంచిలి, ఆగస్టు 12 : ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియను ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం బహిష్కరించినట్టు సమాఖ్య ప్రతినిధులు బొడ్డేటి సత్యనారాయణ, కె.విశ్వేశ్వరరావు, ఎ.పాపాజీరావు, వి.రాజాబాబు, ఎ.చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు ఎంఈవో మీనాక్షికి వినతి పత్రం అందజేసినట్టు వివరించారు. ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన పనిసర్దుబాటులో జరుగుతున్న అసంబద్ధతను తొలగించకుండా ముందుకు వెళితే ఈ కౌన్సిలింగ్‌ను బహిష్కరించేందుకు ఫ్యాప్టో వెనుకాడేది లేదని వారు స్పష్టం చేశారు.

కోటవురట్లలో..

కోటవురట్ల : ఉపాధ్యాయుల పని సర్దుబాటు కౌన్సెలింగ్‌ను మండలంలోని ఉపాధ్యాయులు బహిష్కరించారు. సర్‌ప్లస్ జాబితాలోని ఆయా సబ్జెక్టులలో జూనియర్లను గుర్తించడంతో పాటు కొరత ఉన్న పాఠశాలల్లో సర్దుబాటుకు 32 పోస్టులు ఖాళీలను చూపించారు. దీంతో సోమవారం ఇక్కడి ఎంఆర్‌సీ కార్యాలయానికి పదహారు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 16 ఎస్‌జీటీ పోస్టులు కౌన్సెలింగ్ కోసం విచ్చేశారు. సర్దుబాటు విధానంలో లోపాలు ఉన్నాయని గుర్తించి బహిష్కరించారు. అనంతరం ఎంఈవో రామారావు, జోషిలకు వినతి పత్రం అందజేశారు.



కోటవురట్లలో...

ఏఎంఏఎల్ కళాశాలలో డ్రగ్ ఫ్రీ ఇండియాపై ప్రతిజ్ఞ



డ్రగ్ ఫ్రీ ఇండియాపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

కొత్తూరు, ఆగస్టు 12 : ఇక్కడి ఏఎంఏఎల్ కళాశాలలో 'నాశ ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయబాబు విద్యార్థులందరితో సమావేశమయ్యారు. దేశంలో డ్రగ్ వినియోగం పెరిగి యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్ ఫ్రీ ఇండియా ప్రాముఖ్యతను, ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. అనంతరం వారందరితో డ్రగ్ ఫ్రీ ఇండియాపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యా పకేతర బృందం పాల్గొన్నారు.

'జనసేన పార్టీ సభ్యత్వ నమోదు విజయవంతం'



పార్టీ నాయకులను సత్కరిస్తున్న గెడ్డం బుజ్జి

పాయకరావుపేట, ఆగస్టు 12 : జనసేన ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం నియోజకవర్గంలో విజయవంతమైందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గెడ్డం బుజ్జి అన్నారు. సోమవారం ఇక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమంలోనాలుగు మండలాల్లో వంద సభ్యత్వాలు పైబడి చేసిన యాభై మందిని సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలో 14,500సభ్యత్వాలు పూర్తిచేసి రాష్ట్రంలో 15వ స్థానం సాధించామన్నారు. పార్టీ సభ్యత్వాలు చేసినవారిలో అత్యధికంగా యూత్ నాయకుడు గెడ్డం చైతన్య 800 సభ్యత్వాలు, నల్లల రత్నాజీ 718 సభ్యత్వాలు నమోదు చేసినట్టు చెప్పారు. నామవరం పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు గెడ్డం కన్నబాబు, గెడ్డం చైతన్య, ఆకాష్‌తో పాటు పార్టీ నాలుగు మండలాల అధ్యక్షులు యగదాసి నానాజీ, వెలగా సుధాకర్, పప్పల శివ, సింగంపల్లి శ్రీను, పట్టణ అధ్యక్షుడు ఆచంట దొర, పల్లి దుర్గారావు, జగ్గన్నదొర, నారపురెడ్డి పద్మ, గీసాల పద్మ, శివలంక నాగమల్లి, ప్రసాదుల గణేష్, ముత్తి కార్తీక్, కర్రి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

'బడ్జెట్‌లో సామాన్య, మధ్య తరగతికి అన్యాయం'

కొత్తూరు, ఆగస్టు 12 : కేంద్రం మధ్య తరగతి, సామాన్య ప్రజలకు దగా బడ్జెట్‌ను ప్రకటించి, వారికి మొండి చెయ్యి చూపడం అన్యాయమని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఎ.అజయ్‌శర్మ అన్నారు. సోమవారం అనకాపల్లి ఎల్ఐసీ క్లబ్‌లో కేంద్ర బడ్జెట్‌పై నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు పెద్దపీట వేసేలా ఉందన్నారు. రైతులకు ఇందులో 2.5శాతం తగ్గించారని, అలాగే మద్దతు ధర ఇతర అంశాలపై స్పష్టత లేదని వాపోయారు. పోలవరం ప్రాజెక్టు, వెనుకబడిన జిల్లాలకు, రైల్వే జోన్ వంటి వాటిపై ఎటువంటి కేటాయింపులు ఇవ్వలేదన్నారు. స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరణ గురించి కూడా స్పష్టత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎల్ఐసీ కార్యదర్శి ఆడారి శ్రీనివాసరావు, ఎస్.కె.శాస్త్రి, బి.ఉమామహేశ్వరరావు, గంటా శ్రీరామ్, ఆర్.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో చేరికలు



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

అచ్యుతాపురం, ఆగస్టు 12 : ఎలమంచిలి నియోజకవర్గంలో వైసీపీ నుంచి జనసేన పార్టీలోకి చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. రాంబిల్లి మండలం దిమిలి సర్పంచ్ బంగారు చిలుకు, వార్డు మెంబర్లు గొన్న మంగ, రేబాక వరహాలమ్మ, మాదల రాజు, నగిరెడ్డి నాని, నగిరెడ్డి తులసి, బంగారు బాబ్జీలు సోమవారం అచ్యుతాపురంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. నాయకులు జనపరెడ్డి శ్రీనివాసరావు, భైలపూడి శ్రీరామదాసు, పప్పల నూకన్న దొర, కొట్టపు వడ్డి కాసులు, సేనాపతి సన్యాసిరావు, పొట్నూరి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువలను మెరుగుపర్చండి : సీపీఎం

అనకాపల్లి టౌన్, ఆగస్టు 12 : పట్టణం గుండా ప్రవహించే యల్లయ్య, చెర్లోపలి పంట కాలువలను మెరుగుపర్చాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ఆయా గ్రోయిన్‌లతో పాటు పంట కాలువలను ఆ పార్టీ నాయకులు గంటా శ్రీరామ్, రుత్తల శంకరరావు, కాళ్ల తేలయ్యబాబు, ఉమా మహేశ్వరరావు, చలపతిల బృందం పరిశీలించారు. పంట కాలువలు ఆక్రమణలకు గురవ్వడంతో పాటు కాలువలన్నీ పూడికపోయి ఉన్నాయన్నారు. గ్రోయిన్లు దెబ్బతినడం, పంట కాలువల్లో పూడిక పేరుకుపోవడంతో సాగునీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. వీటిని ఆనుకుని ఉన్న డ్రైనేజీలు కూడా అధ్వానంగా మారడంతో పట్టణ ప్రజలు దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. మురుగునీరు పోవడానికి ఔట్‌లెట్ ఏర్పాటుతో పాటు పంట నీరు సరిగా పారేలా చర్యలు తీసుకోవాలని అధికారులను వారు కోరారు.

'సౌకర్యాలు లేనిచోట ఐటీఐ ప్రాక్టికల్స్ తగదు'

అనకాపల్లి టౌన్, ఆగస్టు 12 : సౌకర్యాలు లేని ఐటీఐ కళాశాలల్లో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం సరికాదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.రమణ అన్నారు. సోమవారం ఇక్కడ జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీఐ కళాశాల్లో సోమవారం నుంచి ప్రాక్టీకల్ పరీక్షలు ప్రారంభమయ్యాయన్నారు. కొన్నిచోట్ల ప్రాక్టికల్ పరీక్షలకు సౌకర్యాలు లేకపోయినా అనుమతులు ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ నాయకులు వెంకటేష్, అర్జున్, చలపతి పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటేకు అనకాపల్లి విద్యార్థి



సంతోష్‌ను అభినందిస్తున్న రత్నాకర్

అనకాపల్లి టౌన్, ఆగస్టు 12 : కర్ణాటకలో ఈనెల 24, 25 తేదీల్లో జరగనున్న ఐదో అంతర్జాతీయ కరాటే చాంపియన్‌షిప్ పోటీలకు పట్టణానికి చెందిన నానేపల్లి సంతోష్ అనే విద్యార్థి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా సోమవారం అతనిని టీడీపీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షుడు దాడి రత్నాకర్ తన కార్యాలయంలో అభినందించారు. ఈ పోటీల్లో రాణించి అనకాపల్లికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. కోచ్ టి.ఈశ్వరరావు, శిలపరశెట్టి బాబి పాల్గొన్నారు

కశింకోట మండల సమావేశం రేపు

కశింకోట, ఆగస్టు 12 : ఇక్కడి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం మండల సర్వసభ్య సమావేశం జరగనుందని ఎంపీడీవో కె.శేషుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో ఎటువంటి తీర్మానాలు చేయకుండా కేవలం శాఖలపై మాత్రమే సమీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిబంధనలకు లోబడి నిర్వహిస్తామని వివరించారు.

రాంకీలో 135 మంది రక్తదానం



రక్తదానం చేస్తున్న రాంకీ ఉద్యోగులు

పరవాడ, ఆగస్టు 12 : రాంకీ ఫౌండేషన్ 18వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం రాంకీ పరిపాలన కార్యాలయం ప్రాంగణంలో విశాఖ ఫార్మాసిటీ సహకారంతో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. విశాఖ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ పీపీ లాల్‌కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. 135 మంది రక్తదానం చేశారు. రోటరీ క్లబ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మాసిటీ డీజీఎం గిరిధరభక్షి, రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ కె.శ్రీకాంత్, రోటరీ క్లబ్ చైర్మన్ కె.శ్రీనివాసరావు, ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మలునాయుడుపాలెంలో

సబ్బవరం : మలునాయుడుపాలెంలో సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన 46మంది యువకులు రక్తాన్ని దానం చేశారు. సింగంపల్లి సూర్యనారాయణ ఏడో వర్థంతి సందర్భంగా అతని మిత్రులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ గండి దేముడు, అనిమిరెడ్డి అప్పలనాయుడు, సిరపరపు అప్పల నాయుడు, నర్సింగరావు పాల్గొన్నారు.

పంచదార్లలో 52 మందికి కంటి పరీక్షలు

రాంబిల్లి, ఆగస్టు 12 : పంచదార్ల గ్రామంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 52 మంది రోగులకు పరీక్షలు జరిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో ఏర్పాటై శిబిరంలో పదకొండు మంది రోగులను కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసి, విశాఖలోని శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రికి తరలించారు. స్థానిక నేత దిన్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రి వైద్య నిపుణులు దుర్గాభవానీ, క్యాంపు మేనేజర్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి డిబేట్, వక్తృత్వ పోటీలు

పరవాడ, ఆగస్టు 12 : ఆంధ్రప్రదేశ్ జీవ వైవిధ్య మండలి డిపార్టుమెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో సోమవారం వాడచీపురుపల్లి హైస్కూల్‌లో జిల్లాస్థాయి డిబేట్, వక్తృత్వ షార్టు ఫిలిం పోటీలను జీవ వైవిధ్యంపై యువత పాత్ర అంశంపై నిర్వహించారు. మండల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారు ఇందులో పాల్గొన్నారు. విజేతలకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేయడం జరుగుతుందని పాఠశాల హెచ్ఎం పి.కనకేశ్వరరావు తెలిపారు. జిల్లా జీవ వైవిధ్యమండలి జిల్లా కో-ఆర్డినేటర్ ఖగ్వేశ్వరరావు, క్లస్టర్ కో-ఆర్డినేటర్ డి.అన్నాజీరావు, సైన్స్ ఉపాధ్యాయులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

ఐద్వా ఆధ్వర్యంలో ఆటల పోటీలు

అచ్యుతాపురం, ఆగస్టు 12 : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మోసయ్యపేటలో ఐద్వా ఆధ్వర్యంలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. లెమన్ స్పూన్, మ్యూజికల్ ఛైర్ తదితర ఆటల్లో అంతా ఉత్సాహంగా తలపడ్డారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా ప్రతినిధులు ధూళి సిరి, పావని, విఘ్నేశ్వరి, అరుణ్‌లతో పాటు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లతో పట్టుబడిన ఒకరిపై కేసు

అనకాపల్లి టౌన్, ఆగస్టు 12 : పట్టణంలో ఒక వ్యక్తి నుంచి ఆరు మద్యం బాటిళ్లను సోమవారం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు హెడ్ కానిస్టేబుల్ బి.రామకృష్ణ తెలిపారు. కశింకోట మండలం వెదురుపర్తికి చెందిన అల్లవరపు సన్యాసినాయుడు పప్పులవారివీధి వద్ద ఉండగా, అనుమానం వచ్చి తనిఖీ చేశామన్నారు. ఆరు ఫుల్‌బాటిళ్ల మద్యం అతని వద్ద లభ్యం కావడంతో కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

ఏయూ జోరు

... 5వ పేజీ తరువాయి

యూనివర్సిటీ ప్రథమ స్థానంలో ఉండగా, ఏయూ 65.96 స్కోరుతో ఏడో స్థానంలో నిలిచింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఉస్మానియా ఆరో స్థానంలో ఉంది.

ర్యాంకు కేటాయింపు ఎలా..?

ఈ ర్యాంకులు కేటాయించడానికి ముందు ఎన్ఐఆర్ఎఫ్ వర్సిటీలోని అనేక అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. విద్యార్థుల సంఖ్య, ఫ్యాకల్టీ అండ్ విద్యార్థుల రేషియో, పీహెచ్‌డీ చేసే విద్యార్థుల సంఖ్య, పరిశోధనలు, పబ్లికేషన్స్, ఆర్థిక వనరులు, వినియోగం, క్వాలిటీ ఆఫ్ పబ్లికేషన్స్ వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ సంస్థ ర్యాంకులను కేటాయిస్తుంది. ఏయూ మెరుగైన ర్యాంకు సాధించడం పట్ల ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో అన్ని విభాగాల్లో టాప్‌లో నిలిచేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు.

మెరుగుపడిన ఐఐఎం ర్యాంకు..

తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఐఐఎం విశాఖపట్నం కూడా మెరుగైన ర్యాంకు సాధించింది. మేనేజ్‌మెంట్ కేటగిరీ జాబితాలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) విశాఖపట్నం 59.20 స్కోరుతో 26వ స్థానాన్ని దక్కించుకుంది. గత ఏడాది 29వ స్థానంలో నిలిచిన ఐఐఎంవీ మూడు స్థానాలను మెరుగుపరుచుకుంది. గడిచిన కొన్నాళ్లుగా ర్యాంకును మెరుగుపర్చుకుంటూ వస్తోంది. 2022లో 33వ స్థానాన్ని సాధించగా, గత ఏడాది 29, ఈ ఏడాది 26వ స్థానాన్ని దక్కించుకుంది. మెరుగైన ర్యాంకు సాధించడం పట్ల డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఫ్యాకల్టీ, సిబ్బంది కృషితోనే మెరుగైన ర్యాంకు సాధ్యమైందన్నారు.

మందకొడిగా వరినాట్లు

... 5వ పేజీ తరువాయి

పరిధిలో వరి నాట్లు జోరుగా సాగేందుకు అవకాశం ఉండేది. రిజర్వాయర్ల నుంచి నీరు విడుదల చేసినా, ఎగువ ప్రాంతాల్లోని రైతులే వాటిని వాడుకుంటుండడంతో ఇంకా దిగువ కాల్వలకు నీరు పారడం లేదు. వర్షాలు కురిస్తే తప్ప నాట్లు వేసేందుకు అవకాశం లేకపోవడంతో ప్రస్తుతం మందకొడిగా సాగుతున్నాయి. ఇక గౌరీపట్నం పరిధిలో సైతం వరినాట్లు కూడా ఊపందుకోలేదు. ఇక్కడ కూడా రైతులు కాలువల ద్వారా వచ్చే నీటి కోసం ఎదురుచూస్తున్నారు. మండలంలో చెరువు ఉన్న లక్ష్మీపురం పరిధిలో 70 శాతం, ఖండేపల్లిలో 70 శాతం మేర వరినాట్లు పడగా, మిగిలిన లక్కవరం, జన్నవరం, చాకిపల్లి, కన్నంపాలెం తదితర ప్రాంతాల్లో ఇంకా వరినాట్లు పడలేదు. ఈ నెలలో ఓ మూడు, నాలుగు రోజులు గట్టిగా వర్షాలు కురిస్తే, వరినాట్లు ఊపందుకునే పరిస్థితి ఉంటుందని వ్యవసాయశాఖ అధికారులు అంటున్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ఎలమంచిలి, ఆగస్టు 12 : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆవిర్భావ దినోత్సవాన్ని ఇక్కడి బాలుర వసతి గృహం వద్ద సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సం దర్భంగా సమాఖ్య డివిజన్ ప్రతినిధి సతీష్ పతాకాన్ని ఆవి ష్కరించారు. అనంతరం విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ చేపడుతున్న పోరాటాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి డివిజన్ ప్రతినిధి నూకరాజు, మధు, ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట : పట్టణంలోని బీసీ కళాశాల బాలికల వసతి గృహం ఆవరణలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఫెడరేషన్ మాజీ నాయకులు రావు జగ్గారావు జెండాను ఆవిష్కరించి ఫెడరేషన్ లక్ష్యాలను విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట డివిజన్ కార్యదర్శి జగదీష్, సీతలత, ప్రసాద్, ఏసు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

జలాశయాల గేట్లు భద్రమేనా?

... 5వ పేజీ తరువాయి

పట్టించుకున్న పరిస్థితి లేదు. ఈ గేట్లు ఎత్తాలన్నా, దించాలన్నా మాన్యువల్‌గా చేయాల్సిన పరిస్థితి. ఆరు గేట్ల స్థానంలో కొత్తగా మోటార్లు ఆధారంగా పనిచేసే హైడ్రాలిక్ లిఫ్టింగ్ గేట్లు మార్చాలనే ప్రతిపాదన ఉన్నప్పటికీ నిధుల కేటాయింపులు లేక పనులు జరగలేదు. మాడుగుల మండలం పెద్దేరు జలాశయ పూర్తిస్థాయి నీటిమట్టం 137 మీటర్లు కాగా, 4 ప్రధాన గేట్లు ఉన్నాయి. రెండు గేట్లు మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం జలాశయాల భద్రతపై దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం

జిల్లాలో జలాశయాల గేట్ల నిర్వహణపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైవాడ, కోనాం జలాశయాల వద్ద నాలుగు గేట్లకు మాత్రమే మరమ్మతులు చేయాల్సి వుంది. తుంగభద్ర గేటులా జిల్లాలో జలాశయాల గేట్లు ఎక్కడా కొట్టుకుపోయే పరిస్థితి లేదు. తరచూ జలాశయాల వద్ద గేట్ల పర్యవేక్షణ, రోజువారీ నిర్వహణ పనులు జరుగుతున్నాయి. పాత గేట్ల మరమ్మతు పనులు, ఆధునికీకరణ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం. **-ఎ.త్రినాథం, ఈఈ, జలవనరులశాఖ, అనకాపల్లి**

నర్సీపట్నం నియోజకవర్గం

తహసీల్దార్ దృష్టికి గ్రామాల్లో సమస్యలు


తహసీల్దార్‌ను కలిసిన టీడీపీ నాయకులు

నాతవరం, ఆగస్టు 12 : మండలంలో రెవెన్యూ శాఖ పరమైన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టిసారించాలని నూతనంగా నాతవరం తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసునాయుడును టీడీపీ మండల నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, మాజీ జడ్పీటీసీ కరక సత్యనారాయణ తదితరులు ఆయనను కలిశారు. చిక్కుడుపాలెం, గుమ్మిడిగొండ వద్ద తాండవ నదిలో ఉన్న ఇసుక నిల్వలు గురించి చర్చించారు. తాండవ ప్రాజెక్టు కమిటీ మాజీ ఛైర్మన్ పారుపల్లి కొండబాబు, మాజీ ఎంపీపీలు ఎన్.విజయ్‌కుమార్ సింగంపల్లి సన్యాసిదేముడు, నాయకులు అప్పిరెడ్డి మాణిక్యం, శెట్టిలోవ, మన్యపురట్ల మాజీ సర్పంచ్ వనిమిన సూర్యారావు, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు సూరిబాబు పాల్గొన్నారు.

ఘనంగా రంగనాథన్ జయంతి

నర్సీపట్నం, ఆగస్టు 12 : ఇక్కడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజు ఆధ్వర్యంలో సోమవారం లైబ్రేరియన్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విశ్రాంత లైబ్రేరియన్లు కె.త్రిమూర్తులు, ఆర్.కన్నబాబు, పి.దమయంతిలను సన్మానించారు. రోలుగుంట, మాకవరపాలెం, కోటవురట్ల గ్రంథాలయాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో నర్సీపట్నానికి పతకాలు


తహసీల్దార్‌ను కలిసిన టీడీపీ నాయకులు

నర్సీపట్నం, ఆగస్టు 12 : ఏపీ స్టేట్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ ఆధ్వర్యంలో ఆదివారం రాజమండ్రిలో జరిగిన పోటీల్లో నర్సీపట్నానికి చెందిన పలువురు విద్యార్థులు పతకాలు సాధించారు. ఎస్.హనైతి, జి.హన్విత, ఎస్.పూజిత, ఎం.మనోజ్ కుమార్, ఆర్.హేమంత బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. ఎస్.తనుష్‌చంద్ర, ఎస్.యోషిత, ఎం.దీయోస్, ఆర్.మోక్షిత్ సిల్వర్, ఎస్.శివలింగేశ్వరరావు, పీహెచ్.ప్రశాంత్, జి.హేమ ప్రసన్న బ్రాంజ్ పతకాలను దక్కించుకున్నారు. వీరిని ఆర్డీవో జయరాం ఇక్కడ అభినందించారు. వెలగా నారాయణరావు, ఆర్.ప్రసాద్, మౌనిక పాల్గొన్నారు.

మత్తు.. జీవితాలు చిత్తు

▸▸ మూడు మండలాల్లో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీలు

▸▸ చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని వక్తల పిలుపు



మాకవరపాలెం మండలం తూటిపాలలో ప్రతిజ్ఞ



నర్సీపట్నంలో సీనియర్ సివిల్ జడ్జి షియాజ్ ఖాన్, తదితరుల ర్యాలీ

నర్సీపట్నం, ఆగస్టు 12 : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ముందుకు సాగాలని సీనియర్ సివిల్ జడ్జి షియాజ్ ఖాన్ పేర్కొన్నారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థులతో కలిసి సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు యువత మత్తుపదార్థాల బారినపడి తమ చదువు, భవిష్యత్తును పాడుచేసుకోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. మాదకద్రవ్యాల నిరోధానికి ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్‌స్టెన్సెస్ చట్టం చేసిందన్నారు. వీటికి బానిసలైనవారు డ్రగ్ అడిక్షన్ కేంద్రాలను సందర్శించి చికిత్స పొందాలని సూచించారు. ఆర్డీవో జయరాం, మునిసిపల్ కమిషనర్ రవిబాబు, ఎంఈవో నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాదేవిపేట : మత్తుపదార్థాల వల్ల అనర్థాలను వివరిస్తూ గొలుగొండ మండలం కృష్ణాదేవిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.శ్రీహరి మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వల్ల జీవితాలు నాశనమవుతాయన్నారు. అంతా వీటిని దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులు, పంచాయతీ సిబ్బందితో ప్రిన్సిపాల్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రిన్సిపాల్ రుత్తల గంగరాజు, అధ్యాపకులు అంకం రెడ్డి శ్రీనివాస్, చిన్ని, గోవింద్, కార్యదర్శి రాజేష్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మాకవరపాలెం : యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం కోసూరు రాము అన్నారు. మత్తు పదార్థాల వల్ల అనర్థాలను వివరిస్తూ గ్రామంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత బంగారు భవిష్యత్తులను పాడుచేసుకోవద్దని సూచించారు. పంచాయతీ కార్యదర్శి బాబురావు, టీడీపీ నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

పని సర్దుబాటు తీరుపై ఉపాధ్యాయులు నిరసన

మాకవరపాలెం, ఆగస్టు 12 : వైసీపీ ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన 117జీవో వల్ల మండలంలో 43మంది ఉపాధ్యాయ పోస్టులు కోల్పోతున్నట్టు ఉపాధ్యాయ సంఘాలు సోమవారం తెలిపాయి. ప్రైమరీ పాఠశాలల నుంచి 33 మంది, హైస్కూళ్ల నుంచి 10మంది ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీ అవుతున్నాయన్నారు. మండలంలోని అన్ని పాఠశాలలు కలిపి 108 మంది ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ 117జీవో విడుదల చేయడంతో 65 మంది ఉపాధ్యాయులు మాత్రమే మిగులుతారన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పాఠశాలల్లో విద్యార్థులు ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల కొరత ఏర్పడుతుందని ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు.

గొలుగొండ : మండలంలోని పలువురు ఉపాధ్యాయులు 117 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఇన్‌చార్జి ఎంఈవో సత్యనారాయణకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ 21 మంది ఉపాధ్యాయులు మిగులుపోతుండగా ఐదుగుర్ని విద్యార్థుల సంఖ్య ఉన్న పాఠశాలల్లో సర్దుబాటు చేసినట్టు చెప్పారు. మిగిలిన పదహారు మందికి సంబంధించిన సమాచారాన్ని డీఈవో కార్యాలయానికి అందజేసినట్టు చెప్పారు.

మాకవరపాలెంలో పూర్వ విద్యార్థులు సందడి


మాకవరపాలెంలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

మాకవరపాలెం, ఆగస్టు 12 : మండల కేంద్రం మాకవరపాలెం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు సోమవారం ఇక్కడ సందడి చేశారు. 1976-77లో పదో తరగతి చదువుకున్న వీరంతా ఇక్కడి శ్రీకన్య హాలులో కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. సుమారు యాభై వసంతాల అనంతరం కలిసిన వీరు యోగక్షేమాలు తెలుసుకుని నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. సాయంత్రం వరకు సరదాగా గడిపారు.

సీలింగ్ భూములు కాజేసేందుకు పెద్దల ఎత్తులు

▸▸ మంగళగిరిలో ఎమ్మెల్యే 'పంచకర్ల'కు రైతులు వినతి


రమేష్‌బాబుకు వినతిని అందిస్తున్న రైతులు

గొలుగొండ/కృష్ణాదేవిపేట, ఆగస్టు 12 : దీర్ఘకాలంగా తమ సాగులో ఉన్న భూములను ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా కాజేయాలని కొంతమంది పెద్దలు చూస్తున్నారని గొలుగొండ మండలం పాతకృష్ణాదేవిపేటకు చెందిన 30మంది సీలింగ్ భూముల రైతులు మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయానికి వెళ్లి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. వీరి నుంచి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు వినతిని స్వీకరించారు. భూముల వ్యవహారంపై న్యాయం చేయాలని అధికారులు చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోయిందని వారు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ నర్సీపట్నం ఎమ్మెల్యే, శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు దృష్టికి సమస్యను తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు సదరు రైతులు ఇక్కడి విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఊడి చక్రవర్తి, దుంపలపూడి సహదేముడు, లంక సత్యనారాయణ, పాతాల శివ, ఈర్ని చిన్ని, గుడివాడ శివాజీ, ప్రసాద్ పాల్గొన్నారు.

జలాశయాల గేట్లు భద్రమేనా?

... 5వ పేజీ తరువాయి

పట్టించుకున్న పరిస్థితి లేదు. ఈ గేట్లు ఎత్తాలన్నా, దించాలన్నా మాన్యువల్‌గా చేయాల్సిన పరిస్థితి. ఆరు గేట్ల స్థానంలో కొత్తగా మోటార్లు ఆధారంగా పనిచేసే హైడ్రాలిక్ లిఫ్టింగ్ గేట్లు మార్చాలనే ప్రతిపాదన ఉన్నప్పటికీ నిధుల కేటాయింపులు లేక పనులు జరగలేదు. మాడుగుల మండలం పెద్దేరు జలాశయ పూర్తిస్థాయి నీటిమట్టం 137 మీటర్లు కాగా, 4 ప్రధాన గేట్లు ఉన్నాయి. రెండు గేట్లు మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం జలాశయాల భద్రతపై దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం

జిల్లాలో జలాశయాల గేట్ల నిర్వహణపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైవాడ, కోనాం జలాశయాల వద్ద నాలుగు గేట్లకు మాత్రమే మరమ్మతులు చేయాల్సి వుంది. తుంగభద్ర గేటులా జిల్లాలో జలాశయాల గేట్లు ఎక్కడా కొట్టుకుపోయే పరిస్థితి లేదు. తరచూ అన్ని జలాశయాల వద్ద గేట్ల పర్యవేక్షణ, రోజువారీ నిర్వహణ పనులు యథావిధిగా జరుగుతున్నాయి. పాత గేట్ల మరమ్మతు పనులు, ఆధునికీకరణ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం.

- ఎ.త్రినాథం, ఈఈ,
జలవనరుల శాఖ, అనకాపల్లి

మందకొడిగా వరినాట్లు

... 5వ పేజీ తరువాయి

పరిధిలో వరి నాట్లు జోరుగా సాగేందుకు అవకాశం ఉండేది. రిజర్వాయర్ల నుంచి నీరు విడుదల చేసినా, ఎగువ ప్రాంతాల్లోని రైతులే వాటిని వాడుకుంటుండడంతో ఇంకా దిగువ కాల్వలకు నీరు పారడం లేదు. వర్షాలు కురిస్తే తప్ప నాట్లు వేసేందుకు అవకాశం లేకపోవడంతో ప్రస్తుతం మందకొడిగా సాగుతున్నాయి. ఇక గౌరీపట్నం పరిధిలో సైతం వరినాట్లు కూడా ఊపందుకోలేదు. ఇక్కడ కూడా రైతులు కాలువల ద్వారా వచ్చే నీటి కోసం ఎదురు చూస్తున్నారు. మండలంలో చెరువు ఉన్న లక్ష్మీపురం పరిధిలో 70 శాతం, ఖండేపల్లిలో 70 శాతం మేర వరినాట్లు పడగా, మిగిలిన లక్కవరం, జన్నవరం, చాకిపల్లి, కన్నంపాలెం తదితర ప్రాంతాల్లో ఇంకా వరినాట్లు పడలేదు. ఈ నెలలో ఓ మూడు, నాలుగు రోజులు గట్టిగా వర్షాలు కురిస్తే, వరినాట్లు ఊపందుకునే పరిస్థితి ఉంటుందని వ్యవసాయశాఖ అధికారులు అంటున్నారు.

ఏయూ జోరు

... 5వ పేజీ తరువాయి

యూనివర్సిటీ ప్రథమ స్థానంలో ఉండగా, ఏయూ 65.96 స్కోరుతో ఏడో స్థానంలో నిలిచింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఉస్మానియా ఆరో స్థానంలో ఉంది.

ర్యాంకు కేటాయింపు ఎలా..?

ఈ ర్యాంకులు కేటాయించడానికి ముందు ఎన్ఐఆర్ఎఫ్ వర్సిటీలోని అనేక అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. విద్యార్థుల సంఖ్య, ఫ్యాకల్టీ అండ్ విద్యార్థుల రేషియో, పీహెచ్‌డీ చేసే విద్యార్థుల సంఖ్య, పరిశోధనలు, పబ్లికేషన్స్, ఆర్థిక వనరులు, వినియోగం, క్వాలిటీ ఆఫ్ పబ్లికేషన్స్ వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ సంస్థ ర్యాంకులను కేటాయిస్తుంది. ఏయూ మెరుగైన ర్యాంకు సాధించడం పట్ల ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో అన్ని విభాగాల్లో టాప్‌లో నిలిచేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు.

మెరుగుపడిన ఐఐఎం ర్యాంకు..

తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఐఐఎం విశాఖపట్నం కూడా మెరుగైన ర్యాంకు సాధించింది. మేనేజ్‌మెంట్ కేటగిరీ జాబితాలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) విశాఖపట్నం 59.20 స్కోరుతో 26వ స్థానాన్ని దక్కించుకుంది. గత ఏడాది 29వ స్థానంలో నిలిచిన ఐఐఎంవీ మూడు స్థానాలను మెరుగుపరుచుకుంది. గడిచిన కొన్నాళ్లుగా ర్యాంకును మెరుగుపర్చుకుంటూ వస్తోంది. 2022లో 33వ స్థానాన్ని సాధించగా, గత ఏడాది 29, ఈ ఏడాది 26వ స్థానాన్ని దక్కించుకుంది. మెరుగైన ర్యాంకు సాధించడం పట్ల డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఫ్యాకల్టీ, సిబ్బంది కృషితోనే మెరుగైన ర్యాంకు సాధ్యమైందన్నారు.

చోడవరం నియోజకవర్గం

దిబ్బిడిలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

బుచ్చెయ్యపేట, ఆగస్టు 12: దిబ్బిడి వంక చెరువు వద్ద నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను సోమవారం వడ్డాది సబ్ స్టేషన్ సిబ్బంది పునరుద్ధరించారు. 'విద్యుత్ సరఫరా పునరుద్ధరించరూ...' అన్న శీర్షికతో శనివారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి వడ్డాది విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈఈ రాజు స్పందించారు. ఈ మేరకు పడిపోయిన విద్యుత్ వైర్లను సరిచేసి సరఫరాను పునరుద్ధరించడంపై రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

అన్నవరం హాస్టల్‌లో సౌకర్యాల కల్పనకు చర్యలు

చోడవరం, ఆగస్టు 12: పట్టణ శివారు అన్నవరం బీసీ బాలికల వసతిగృహంలో సౌకర్యాల కల్పనకు మేట్రిన్ కనకవల్లి సోమవారం చర్యలు చేపట్టారు. మెనూ ప్రకారం భోజనాలు పెట్టడం లేదని, విద్యార్థినులతో సిబ్బంది పనులు చేయిస్తున్నారని ఆదివారం సీఐటీయూ నేతల ఆధ్వర్యంలో విద్యార్థినులు ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. దీనిపై సోమవారం అధికారులు స్పందించారు. వారి ఆదేశాల మేరకు హాస్టల్‌లో పాత ట్యాంకు స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడంతో పాటు మరుగుదొడ్లు బాగుచేసే పనులు నిర్వహిస్తున్నారు. మెనూ ప్రకారం భోజనాలు పెట్టడానికి హాస్టల్‌లో సిబ్బంది చర్యలు చేపట్టారు.

సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ నేతల హర్షం

రోలుగుంట, ఆగస్టు 12: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఎత్తుల అప్పారావు, పులగుజ్జుల శివ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు నిండుగొండ గ్రామంలో సోమవారం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ తీర్పుతో లక్షలాది మంది మాదిగలకు, 59 ఉప కులాలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు

రోలుగుంట, ఆగస్టు 12: ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు స్థానిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ధనలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారం హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత సమస్యను తెలుసుకోవడానికి 150 మంది విద్యార్థుల రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.అప్పలరాజు, అధ్యాపకులు పి.మల్లికార్జునరావు, తులసీ పాల్గొన్నారు.

ఘనంగా రంగనాథన్ జయంతి

బుచ్చెయ్యపేట, ఆగస్టు 12: బుచ్చెయ్యపేట గ్రంథాలయంలో సోమవారం ఎస్.ఆర్.రంగనాథన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. రంగనాథన్ చిత్రపటానికి లైబ్రేరియన్ కష్టారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రంగనాథన్ ఆశయ సాధనకు కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

పట్టాలు పునరుద్ధరించాలని ఆందోళన


దండాలు పెడుతూ నిరసన తెలుపుతున్న దొరపాలెం గిరిజనులు నిరసన

రావికమతం, ఆగస్టు 12: రీ సర్వేలో ఆర్‌వోఆర్ రికార్డుల్లో తొలగించిన తమ పట్టాలను పునరుద్ధరించాలని కోరుతూ రామన్నదొరపాలెం గిరిజనులు సోమవారం చేతులు జోడించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదో షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షుడు కె.గోవిందరావు మాట్లాడుతూ రీ సర్వేకు వచ్చిన రెవెన్యూ అధికారులకు పట్టాదారు పుస్తకాలు, హక్కు పత్రాలు రైతులు సమర్పించారని, సర్వే తరువాత వారి పేర్లు కనిపించలేదని చెప్పారు. పట్టాదారు, వన్‌బీ అడంగుల్ ఇస్తేనే రుణం రెన్యువల్ చేస్తామని, లేకుంటే తీసుకున్న రుణం పూర్తిగా చెల్లించాలని బ్యాంకు అధికారులు ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోతున్నదని వాపోయారు. దీంతో ఫిబ్రవరిలో ఎస్టీ కమిషన్ ఛైర్మన్ శంకరరావుకు ఫిర్యాదు చేయగా, దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారన్నారు. ఈ మేరకు క్షేత్ర స్థాయిలో తహసీల్దార్ పరిశీలించి మార్చి 14న గిరిజనులు సాగులోనే ఉన్నారని, పట్టాలు మంజూరు చేయాలని కలెక్టర్ నివేదిక పంపారని చెప్పారు. ఇది జరిగి ఐదు నెలలు గడుస్తున్నా పునరుద్ధరించలేదని, కలెక్టర్ తక్షణమే స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు ఎ.దేవుడు, ఎస్.చిన్నమ్మలు, ఎస్.నరసమ్మ పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా పశు సంవర్థక శాఖాధికారి బెహరా

46 పశువులకు గర్భకోశ పరీక్షలు

బుచ్చెయ్యపేట, ఆగస్టు 12: పెదమదీనలో సోమవారం నిర్వహించిన పశువైద్య శిబిరంలో 46 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్థక శాఖాధికారి బెహరా మాట్లాడుతూ ఆడ పెయ్యిలు మాత్రమే ఉత్పత్తి కావడానికి లింగ నిర్ధారిత వీర్యం జిల్లాలోని పశు వైద్య కేంద్రాలలో అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. దీనికోసం రూ.1350 కాగా, రాయితీ మినహాయించి రూ.500 చెల్లిస్తే సరిపోతుందని చెప్పారు. కార్యక్రమంలో పశు వైద్యులు భానుబాబు, రాము, సౌజన్య, శివ కుమార్, ఉమామహేశ్వరి, వెటర్నరీ అసిస్టెంట్లు పి.నాగేశ్వరరావు, జి.సత్యనారాయణ, సీతారామ్, మణికంఠ, భాగ్యమాతా, శిరీషా, రైతులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ యువజన దినోత్సవం


యువజన దినోత్సవంలో మాట్లాడుతున్న డేవిడ్

చోడవరం, ఆగస్టు 12: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లయన్స్‌క్లబ్ ఛైర్మన్ కాండ్రేగుల డేవిడ్ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, భవిష్యత్తును తీర్చిదిద్దుకునే మార్గాలపై కళాశాల ప్రిన్సిపాల్ ఉమారాణి, ఎక్సైజ్ సీఐ కిరణ్‌మహేశ్వరి, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి వినయకుమార్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు పసుమర్తి సాంబ, గనిరెడ్డి, ముక్కా రమేష్, వేపాడ సత్యనారాయణ, ఉగ్గిన నాగబాబు, వాణిబాబు, పీడీ గోలిరెడ్డి రాంబాబు, సోషల్ ఫారెస్టు రేంజి అధికారి గౌరీష్ పాల్గొన్నారు.

శిబిరానికి తరలిన వైసీపీ ఎంపీటీసీ సభ్యులు

చోడవరం, ఆగస్టు 12: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వైసీపీ ఎంపీటీసీ సభ్యులను ఇతర ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే ఏజెన్సీ ప్రాంత ఎంపీటీసీ సభ్యులను శిబిరానికి తరలించిన వైసీపీ నేతలు, తాజాగా మైదానప్రాంత ఎంపీటీసీ సభ్యులను విజయవాడ, అక్కడ నుంచి ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శిబిరానికి తరలించే చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగానే చోడవరం, మాడుగుల ప్రాంతాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులను సోమవారం విజయవాడ తరలించారు. ఎన్నికల సమయం నాటికి తిరిగివచ్చేలా వారంతా ఏర్పాట్లు చేసుకున్నారు.

భారీ వర్షం.. రైతుల ఆనందం


చీడికాడలో హోరున పడుతున్న వాన

చీడికాడ, ఆగస్టు 12: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. 15 రోజులుగా మండుతున్న ఎండలకు ఇబ్బందులు పడుతున్న రైతులు ఈ వర్షంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎండిపోతున్న నాట్లు వేసిన పొలాలతో పాటు వరి ఆకుకు ఈ వర్షం ఎంతో ఉపయోగకరమని రైతులు పేర్కొన్నారు.

మాడుగులలో...

మాడుగుల: మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. వారం రోజులుగా వేసవి మాదిరిగా ఎండ తీవ్రతరంగా ఉండడంతో ప్రజలు ఉక్కపోత భరించలేక నానా అవస్థలు పడుతున్నారు. దీంతో సోమవారం కురిసిన వర్షానికి ఉక్కపోత ప్రజలు ఉపశమనం పొందారు. ఇదిలా ఉండగా భారీ ఎండలతో వరినారు మడులలో నీరు లేక రైతులు వర్షం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో మోస్తరు వాన కురియడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడకపోతే ఈ ఏడాది వరి పంట అంతంతమాత్రంగానే ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా భారీ వర్షం పడడంతో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది.

పని సర్దుబాటుపై ఎంఈవోకు వినతి


ఎంఈవో బొంజుబాబుకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

బుచ్చెయ్యపేట, ఆగస్టు 12: జీవో-53 ప్రకారం పని సర్దుబాటు చేయాలని కోరుతూ ఏపీ ఉపాధ్యాయుల సంఘాల సమైక్య నాయకులు సోమవారం ఎంఈవో బొంజుబాబుకు వినతిపత్రం అందజేశారు. పని సర్దుబాటు ప్రక్రియలో సీనియర్‌కు విల్లింగ్ అవకాశం కల్పించాలని, సీనియార్టీని లెక్కించినప్పుడు ప్యానల్ నంబర్ లేదా ర్యాంకును పరిగణలోకి తీసుకోవాలని, సర్దుబాటు ప్రక్రియను మండల, డివిజన్ స్థాయికే పరిమితం చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేకేఎల్ఎన్.ధర్మారావు, ఎస్.దుర్గాప్రసాద్, జిల్లా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు జి.చిన్నబ్బాయి, కె.సుధాకరరావు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, ఇతర సభ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాడుగుల నియోజకవర్గం


చేపల వేలంపాటలో పాల్గొన్న రైతులు

లీజు చెల్లించకపోతే వేలం రద్దు చేస్తాం

చీడికాడ, ఆగస్టు 12: సకాలంలో లీజు చెల్లించకపోతే మధ్యలో వేలం పాట రద్దు చేస్తామని తురువోలు సర్పంచ్ మట్టా అప్పారావు స్పష్టం చేశారు. మండలంలోని తురువోలు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏడాది కాలానికిగాను 31 చేపల చెరువులకు సోమవారం వేలం పాట జరిగింది. ఈ సందర్భంగా పాట పాడిన రైతులు (లీజుదారులు) సకాలంలో చెల్లించి గ్రామ పంచాయతీకి సహకరించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ, పాట పాడిన తేదీ నుంచి ఏడాది వరకూ చేపల పెంపకానికి అవకాశం ఉంటుందన్నారు. దీనికి రైతులంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన

మాడుగుల, ఆగస్టు 12: ఎస్సీ వర్గీకరణ వద్దని షెడ్యూల్ కులాలకు చెందిన వారందరినీ ఐక్యమత్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాల కోరుతూ సోమవారం మాడుగుల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాసరావు, మరువాడ ఈశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. దాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలు నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు యడ్ల కళావతి, జామి రమణ, గాదిరాయి ఎంపీటీసీ మాజీ సభ్యుడు వంకర రాజుబాబు పాల్గొన్నారు.

గోకులం షెడ్లకు దరఖాస్తుల ఆహ్వానం

▸▸ ఏరియా పశు వైద్యశాల ఏడీ చిట్టినాయుడు

మాడుగుల, ఆగస్టు 12: ఉపాధి హామీ పథకం కింద గోకులం షెడ్లు నిర్మించుకునేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మాడుగుల ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు వి.చిట్టినాయుడు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లు కలిగిన పాడి రైతులు మాడుగుల వ్యాప్తంగా 25 గోకులం షెడ్లు మంజూరయ్యాయని చెప్పారు. పశువుల షెడ్డుకు 90 శాతం, గొర్రెలు, మేకలు, కోళ్లకు 70 శాతం వరకు రాయితీ ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. గోకులం దరఖాస్తుతో పాటు లబ్ధిదారుడి ఆధార్, రేషన్ కార్డు, ఉపాధి పథకం జాబ్‌కార్డు జెరాక్స్, రెండు ఫొటోలు, షెడ్డు నిర్మాణ స్థలం వన్‌బీ, ఎన్ని పశువులు ఉన్నాయి తదితర వివరాలతో పాటు గ్రామసభ తీర్మాన పత్రాలు అందించాలని స్పష్టం చేశారు.

విచారణను వేగవంతం చేయండి

దేవరాపల్లి, ఆగస్టు 12: మండలంలోని మారేపల్లికి చెందిన అల్లు అప్పారావు మృతిపై సమగ్రమైన దర్యాప్తు చేసి వాస్తవాలు వెలికి తీయాలని అతని భార్య అల్లు దుర్గలక్ష్మి కోరారు. ఈ మేరకు సోమవారం గ్రామస్థులతో కలిసివచ్చి ఇన్‌చార్జి ఎస్ఐ నారాయణరావుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తన భర్త మృతికి ఓ వ్యక్తి కారణమై ఉంటాడని ఫిర్యాదులో అనుమానం వ్యక్త చేశారు. తనతో వచ్చిన గ్రామస్థులు కూడా తన భర్తది హత్యేనని అనుమానం వ్యక్తం చేస్తున్నారని, దీనిపై విచారణ వేగవంతం చేయకపోతే గ్రామస్థులతో కలిసి ఆందోళనకు దిగుతానని స్పష్టం చేశారు. మాజీ సర్పంచ్ కోటిపల్లి నాయుడు, కిల్లిగోవింద, స్వామినాయుడు, శ్రీను పాల్గొన్నారు.